108 దివ్యదేశ గీతాలు

1108 నారాయణ మంత్రాలు

# నారాయణ మంత్రం


తమిళ మూలం

**శ్రీ.కె. శ్రీనివాసన్**

ఆంధ్రానువాదం

**డా॥ గాలి గుణశేఖర్**



**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**

**2019**

# NARAYANA MANTRAM

Tamil Original

**Sri K. Srinivasan**

Telugu Translation

**Dr. Gaali Gunasekhar**

T.T.D. Religious Publications Series No. 1276
@ All Rights Reserved

First Edition : 2019

Copies : 500

Price :

Published by :
**Sri ANIL KUMAR SINGHAL,** I.A.S.
Executive Officer,
Tirumala Tirupati Devastanams,
Tirupati - 517 501

**D.T.P.**
Publications Division,
T.T.D, Tirupati

Printed at
**Tirumala Tirupati Devastanam's Press**
Tirupati - 517 501

## ముందుమాట

ఎన్నో పుణ్యక్షేత్రాలకు, మరెన్నెన్నో దేవాలయాలకు ఆలవాలం దివ్యభారతావని. అందులో ఆసేతుహిమాచలం భారతదేశంలో వేలాది వైష్ణవక్షేత్రాలు వెలసి ఉన్నాయి.

ఈ వైష్ణవక్షేత్రాలల్లోని అధిదైవతమైన శ్రీమహావిష్ణువును ఎందరో మహనీయులు దర్శించారు, తమిళభాషలో కీర్తించారు. ముఖ్యంగా శ్రీవైష్ణవ సిద్ధాంత ప్రవర్తకులలో పేరెన్నికగన్న పండ్రెండుమంది ఆళ్వారులు శ్రీవైష్ణవ క్షేత్రాలను ఎన్నింటినో దర్శించారు. వాటిలో కొన్నింటిని దర్శించడమే గాక తమిళకీర్తనల్లో స్తుతించారు కూడా. ఇలా ఆళ్వారులు దర్శించి కీర్తించిన వైష్ణవక్షేత్రాలు "శ్రీవైష్ణవదివ్యదేశాలు"గా "దివ్యతిరుపతులు"గా ప్రసిద్ధిని పొందాయి. ఒక్కొక్క వైష్ణవ దివ్యదేశంలో శ్రీమన్నారాయణుడు ఒక్కొక్క పేరుతో వెలసి ఉండడం విశేషం. ఈ దివ్యక్షేత్రాలకు విశేషమైన ప్రాచుర్యం కలిగించిన మహనీయులు భగవద్రామానుజాచార్యులవారు.

ఈ చిన్న పుస్తకంలో అందరూ సులభంగా తెలుసుకొనే విధంగా 108 దివ్యదేశాలను, అందులోని అర్చామూర్తులను, ఆలయశిఖరవిమానాలను, వారిని కీర్తించిన ఆళ్వారులవివరాలను పట్టికరూపంలో పేర్కొనబడింది. ఇంకా ఈ రచయిత ఆ క్షేత్రాలలోని దేవతలను తిరునారాయణ మంత్రంలో కీర్తిస్తూ చిన్న చిన్న గీతాలను రచించడంతోపాటు పుస్తకం చివర్లో భగవద్రామానుజాచార్యులవారి జీవితచరిత్రను, సంగ్రహంగా, సమగ్రంగా తెలియజేశారు.

తి.తి.దేవస్థానం ప్రచురిస్తున్న ఈ చిన్ని పుస్తకాన్ని పఠితలు సద్వినియోగ పరచుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

సదా శ్రీవారి సేవలో...



**కార్యనిర్వహణాధికారి**

తిరుమల తిరుపతి దేవస్థానములు,

తిరుపతి.



## కృతజ్ఞతాభి వందనాలు

"నారాయణమంత్రం"మనే ఈ గ్రంథరచనకు నేను పూనుకొని ఒక సంవత్సరమయింది. 108 దివ్యదేశాల గురించి, అనేక గ్రంథాలను చదివాను. సర్వశక్తి సంపన్నుడైన దేవాధిదేవుని యశస్సును అనుభవించిన స్థితిలో నేను వైకుంఠానికి వెళ్తున్నట్లు భగవదనుభూతికి లోనయ్యాను. ఈ గ్రంథరచనకు పలువురు వైష్ణవమత పెద్దలు సహకరించారు.

కాంచీపుర పెద్దలు శ్రీజయేంద్ర సరస్వతిస్వాములు, శ్రీ విజయేంద్ర సరస్వతి స్వాములు ఆనందించి నన్ను ప్రోత్సహిస్తూ ఆశీర్వదించారు.

తిరుమల పెద్దజీయరు, చిన్నజీయరు ఇచ్చిన అనుగ్రహం, నా జీవితంలో మరువలేనివి. శ్రీపెరుంబూదూరులోని ఎంబార్ జీయర్‌స్వాముల కరుణ ఇంత అని కొలువలేనిది. అలాగే సింగప్పెరుమాన్ స్వాముల నిండు దయ ఎంతో విశిష్టమైనది. తొంభై ఏళ్ళు దాటిన నావల్‌పాక్కం వరదతాతాచార్యులవారు చూపిన మార్గదర్శకత్వం చాల గొప్పది.

ఇందరి మహనీయుల ఆనందవీక్షణాలు నాపాలిటి శ్రీరామరక్ష!

నారాయణుని భక్తులు, నా మిత్రులూ అయిన శ్రీఎస్.టి.నెడుంజెళియన్ నాకు అనేక విధాలుగా సహాయసహకారాలను అందజేశారు. అంతేకాక నేను నిస్పృహకు లోనయినప్పుడల్లా నా భుజం తట్టి ప్రేరణను, ధైర్యాన్ని కలిగించారు. ఆయన భక్తి పరమాశ్చర్యాన్ని కలిగిస్తుంది. అహోబిల శ్రీలక్ష్మీ నరసింహస్వామివారు, వారికీ, వారి కుటుంబానికి సంపూర్ణ ఆయురారోగ్యసౌఖ్య సంపదలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

సప్తగిరి మాసపత్రిక సంపాదకులు నా మిత్రులు వి.జి.చొక్కలింగం ఇచ్చిన ప్రోత్సాహానికి నా ధన్యవాదాలు. తొలుత 108 దివ్యదేశాల వివరాలను

అందజేసిన నా సోదరి శ్రీమతి వత్సల క్షేమంగా వర్ధిల్లాలని పరమాత్ముని ప్రార్థిస్తున్నాను. ఆడిటర్ శ్రీధర్‌గారికి, విష్ణుమూర్తి ఆలయాల్లోని భట్టరు స్వాములవారికి నన్ను ఆశీర్వదించినందులకు భక్తిపూర్వకప్రణామాలు తెలియజేసుకుంటున్నాను.

ప్రజలందరూ ఆనందంగా జీవిస్తూ, చివరలో ముక్తిని పొందడానికి నారాయణ మంత్రం ఉపయోగపడుతుందని పెద్దలు చెబుతున్న మంచిమాట.

ఇక భక్తులైన పాఠకులు ఇచ్చే ఆదరణ, ప్రోత్సాహం నా ఆధ్యాత్మిక ప్రయాణానికి అనుకూలిస్తుందని విశ్వసిస్తున్నాను.

కృతజ్ఞతాభివందనాలు



## శ్రీ ఆదిశంకరులు



సర్వలోక శరణ్యాయ
బోధేంద్ర గురుమూర్తయే
శ్రీధరార్య స్వరూపాయ
నామోత్తారాయ మంగళమ్

# నారాయణ మంత్రం

కి. శ్రీనివాసన్ భక్తి శ్రద్ధలతో సమర్పించిన (తమిళభాషలో) 108 దివ్యదేశ గీతాలు 1108 నారాయణ మంత్రాలు

శ్రీ విష్ణుమూర్తి అష్టోత్తరశత దివ్యదేశనామధేయాలు,
దేవేరుల దివ్యనామ స్తోత్రాలు
108 నామావళి స్తుతులు

**అనువాదం :** డాక్టర్ గాలి గుణశేఖర్



**గురుర్బ్రహ్మా, గురుర్విష్ణుః**
**గురుర్దేవో మహేశ్వరః**
**గురుస్సాక్షాత్ పరంబ్రహ్మా**
**తస్మై శ్రీగురవే నమః**

**గురవే సర్వలోకానాం**
**భిషజే భవరోగిణాం**
**నిధయే సర్వవిద్యానాం**
**దక్షిణామూర్తయే నమః**

కాంచి-కామకోటి 87-వ పీఠాధిపతి జగద్గురు శ్రీ జయేంద్ర సరస్వతి స్వాములు 77-వ జయంతి (14-08-2011) సందర్భంగా 13-08-2011వ తేదీన సకలమానవాళి సర్వశుభాలను పొందాలనే ఆశయంతో 'నారాయణమంత్ర'మనే ఈ గ్రంథం (తమిళంలో) ఆవిష్కరింపబడింది.

Sri Chandramouleeswaraya Namaha
Sri Sankara Bhaghavadpadacharya Paramparagatha Moolamnaya Sarvagnapeeta
His Holiness Sri Kanchi Kamakoti Peetadhipathi
JAGADGURU SRI SANKARACHARYA SWAMIGAL
Srimatam Samsthanam
No.I, Salai Street, Kanchipuram - 631 502.

కలిఃశయానో భవతి – అన్నట్లు తన నిజస్వరూపాన్ని మరచి అజ్ఞానంతో నిద్రిస్తున్న జీవులను పెద్ద ధ్వనితోనే మేల్కొల్పాలి. శబ్దాలలో విశిష్టమైన శబ్దం నారాయణనామం. కనుక పాపాలను పరిహరించి, పుణ్యాన్ని పెంపొందించే నారాయణ శబ్దాన్ని సాధకుని ప్రారంభస్థితి సాధనగా పెద్దలు అనుగ్రహించారు. నారాయణ నామ సంకీర్తనం తమ సహజస్వభావం కావడంవల్ల ఉన్నత జ్ఞాన సంపన్నులైన మహాత్ములు సైతం నారాయణ నామస్మరణను అనునిత్యం కొనసాగిస్తుంటారు. "యోగినాం నృపనిర్ణీతం హరేర్నామాను కీర్తనమ్'.

సంసారి జీవుడు నిద్రిస్తుండడమేకాక, బలమైన సంసార ప్రపంచ జ్వర పీడితుడవుతున్నాడు. ఈ జ్వరం నుంచి ఇతణ్ణి సంపూర్ణంగా విడిపించాలి. ఎవరు విడిపించాలి? 'వైద్యో నారాయణో హరిః అన్నట్లు భగవంతుడైన నారాయణుడే వైద్యుడై వచ్చి చక్కటి ఔషధాన్నిచ్చి సంసారులైన జీవులను ప్రపంచ జ్వరం నుంచి విడిపించగలడు.

వైద్యుడు సాక్షాత్తు భగవంతుడైన నారాయణుడు. ఔషధం నారాయణ నామం. కనుక నారాయణుని ఆశ్రయించి, మకరందం కంటె మధురమైన నారాయణనామాన్ని "తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర" అనే గీతాచార్యుని ఉద్బోధను పాటించి సర్వదా పరమాత్మ స్మరణతో జపించాలి. అలా స్మరిస్తూ ఉన్నట్లయితే అంత్యకాలంలోను నారాయణ నామం గుండెలో పదిలమై ఉంటుంది. అంత్యకాల స్మృతి భగవన్నామస్మరణ అయితే ముక్తిపొందడం నిశ్చయం. మానవజన్మ తరిస్తుంది. "జన్మలాభః పరః పుంసాం అంతే నారాయణ స్మృతిః".



ఈ వాస్తవాన్ని గ్రహించి, మన మఠానికి సంబంధించిన ప్రియాంతేవాసి శ్రీ.కి.శ్రీనివాసన్ గారు 'నారాయణ మంత్ర' మనే శీర్షికతో 108 దివ్యదేశాల గురించి గీతాలను సులభశైలిలో క్షేత్ర చరిత్రతో బాటు అందంగా సంపుటీకరించారు. 108 దివ్యదేశాల గురించిన వివరాలు, స్తోత్రాలు సమకూర్చడం అభినందనీయం.

శ్రీమహాత్రిపురసుందరీసమేత శ్రీ సుందరమౌళీశ్వరస్వామి అనుగ్రహంతో శ్రీ శ్రీనివాసన్ గారు ఇటువంటి సద్గ్రంథాలను పెక్కింటిని రచించి తరించాలని ఆశీర్వదిస్తున్నాను.

నారాయణ స్మృతిః

శ్రీధర శ్రవణ శుక్లప్రథమా
శ్రీ శంకరనామ సంవత్సరం 2521
కాంచీపురం - 631 502

**శ్రీ మద్వేద మార్గ ప్రతిష్ఠాపనాచార్యోభయ వేదాంత ప్రవర్తకులైన శ్రీమత్పరమహంస పరివ్రాజికా వార్యులైన తిరుమల తిరుపతి తిణ్ణన్నూరు దేవస్థానములకు ధర్మకర్తలైన పెరియ కోవిల్ కేళ్వి అప్పన్**

**44-వ పట్టశ్రీ శ్రీ తిరుమల-తిరుపతి తిణ్ణన్నూరు ధర్మకర్తలైన శ్రీశ్రీశ్రీ శఠగోపరామానుజ పెరియజీయర్‌స్వాముల అనుగ్రహ భాషణం - తిరుపతి**

శ్రీ శఠగోప రామానుజ పెద్దజియ్యంగార్
# 227,G.N. మాడా వీధి,
తిరుపతి.

27.07.2011

నారాయణ స్మరణ పూర్వకంగా లిఖించి పంపిన పత్రిక

శ్రీః

చెన్నై నుంగంబాక్కంలో నివసిస్తూ LIC కార్యాలయంలో పనిచేస్తున్న గౌరవనీయులు శ్రీ శ్రీనివాసన్‌గారు రచించిన నారాయణమంత్రమనే ఈ గ్రంథంలో 108 శ్రీ వైష్ణవ దివ్యదేశాలలో కొలువున్న విష్ణుమూర్తుల వివరాలతోబాటు, మరికొన్ని అభిమాన క్షేత్రాలలోని మూర్తుల వివరాలను చేర్చి 1108 నారాయణ మంత్రాలు పాటల రూపంలో పొందుపరపబడ్డాయి. ఇదొక గొప్ప ప్రయత్నం. నారాయణుని కీర్తించి కీర్తించి భక్తులు సద్గతి గాంచడానికి అనువుగా ఈ గ్రంథం రూపొందింది. అన్నిటికీ మూల పదార్థమైనవాడు నారాయణుడు. 108 దివ్యదేశ విష్ణుమూర్తుల, వారి దేవేరుల స్తుతులు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పామరులు సైతం అర్థం చేసుకోగలిగిన రీతిలో సులభశైలిలో ఇవి రచింపబడ్డాయి. వీటితోబాటు 108 దివ్యదేశాల వివరాలను పట్టికగా తీర్చిదిద్దిన తీరు శ్లాఘనీయం.

ఆళ్వార్లు భగవంతుని మంగళాశాసనం చేసిన పాశురాలు కొన్ని ఇందులో చోటు చేసుకున్నాయి. భగవద్రామానుజుల చరిత్ర కూడా ఉండడం ముదావహం. అనేక మంగళాశాసనాలు.

నిత్య శ్రీ నిత్యమంగళమ్.



శ్రీమతే రామానుజాయ నమః
శ్రీమత్ వేదాంతమార్గ ప్రతిస్థాపనాచార్య
ఉభయ వేదాంతాచార్య అనుగ్రహించిన
శ్రీమత్ పరమహంస ఇళైయ కోవిల్‌కేళ్వియప్పన్
శ్రీశ్రీ గోవింద రామానుజ చిన్నజీయర్ స్వామి

**తిరుమల తిరుపతి చిన్నజీయర్ స్వామి మఠం**
నెం : 116, గోవిందరాజ స్వామి, సన్నిధి వీధి
తిరుపతి - 517 501
Ph: 0877 - 2228999

తేది:27.07.2011

**కమలనాభుని దివ్యచరణముల గొలువ నెంచు**
**భక్తులెపుడు నారాయణ నామస్మరణము చేయుటొప్పు**

108 శ్రీ వైష్ణవ దివ్యదేశాలలో కొలువున్న విష్ణుమూర్తిని గురించి 1108 నారాయణ మంత్రాలను పాటలుగా రచించడం సరికొత్త సత్ప్రయత్నం. “నారాయణుండు నయముల గూర్చు మనకు” అని శ్రీ ఆండాల్ తమ ‘తిరుప్పావై’ పాశురంలో తెలియజేశారు. చెన్నై నుంగంబాక్కం వాస్తవ్యులు శ్రీ శ్రీనివాసన్‌గారు ఇంతటితో సంతృప్తి చెందకుండా మరిన్ని ప్రయత్నాలు కొనసాగిస్తూ ఉండాలని శ్రీ వేంకటేశ్వర పాదారవిందాలకు ప్రణమిల్లి ప్రార్థిస్తున్నాను.

దీర్ఘాయుష్మాన్ భవ.

## SRI MUDALIANDAN SWAMI THIRUMALIGAI

శ్రీ కి.శ్రీనివాసన్ గారికి

108 దివ్యదేశాల నామావళి మంత్రాలు, తత్సంబంధమైన వివరాలను ప్రపంచానికి తెలియజేయాలనే మీ ఆశయం, సంతస్సంకల్పం మాకు మిక్కిలి సంతోషాన్ని కలిగించింది. ఈ గ్రంథం ద్వారా ప్రయోజనం పొందాలని భాగవతులకు మంగళాశాసనం చేస్తున్నాను.

03-06-2011



శ్రీమతే రామానుజాయ నమః

**డా॥ వి.జి.చొక్కలింగం యం.ఏ.,పిహెచ్.డి.,**
సహాయ సంపాదకులు, సప్తగిరి.
తిరుమల తిరుపతి దేవస్థానమం, తిరుపతి.

### నివేదన

**లోక జనులెల్లరెఱుగు నీటుల నమో నారాయణా యని**
**గాన మాలపింప నెంచిన భక్తులందఱు మంగళాశాసనము పాడుడీ!**

భగవంతుని కంటె భగవంతుని దివ్యనామానికి బలం ఎక్కువ. 'ముద్దబంగారము వలె, భగవంతుని పరిచర్యాభరణము వలె అతడి దివ్య నామమలరు' నన్నది పెద్దల వాక్కు. అన్నియుగాలలోను నామజపానికి ఫలితం ఎక్కువ. కృతయుగంలో నారాయణ నామమంత్ర జపంవల్ల ప్రహ్లాదుడు ముక్తి పొందాడు. త్రేతాయుగంలో వానరులు శ్రీరామనామ జపంతో రామసేతువు నిర్మించారు. ద్వాపరయుంగలో గోవింద నామంతో ద్రౌపది మానసంరక్షణ జరిగింది. కలియుగంలో సంపూర్ణంగా దివ్యనామ జపమే ముక్తి ప్రదాయం. ఈ కారణంగానే వైష్ణవమహాచార్యులు శ్రీరామానుజులు మంత్రరాజమైన అష్టాక్షరి 'ఓం నారాయణాయ' మంత్రాన్ని ప్రపంచ జనులందరూ లబ్ధిపొందాలని 'తిరుకొట్టియూరు' గోపురం మీద నిల్చొని ఉపదేశించారు. 108 దివ్యదేశ విష్ణుమూర్తి దివ్యనామాలను పాటలరూపంలో గ్రంథంలో చేర్చడం నారాయణ మంత్రానికి శ్రేష్ఠతను కలిగిస్తున్నది. ఈ గీతాలను ఆలపించడం ద్వారా నారాయణమంత్రాన్ని జపించడంతో బాటు 108 దివ్యదేశమూర్తులను అర్చించిన తృప్తి మనకు లభిస్తుంది. గ్రంథ రచయిత దృక్పథం, ఆధ్యాత్మిక చింతన ప్రశంసార్హం. అందరూ చదివి ఆనందించదగినది ఈ గ్రంథం.

వైష్ణవం వర్ధిల్లుగాక!

27-07-2011 **డా॥ వి.జి.చొక్కలింగం**

ఓమ్ నమో నారాయణాయ

**శ్రీ కె.యన్.రామమూర్తి శ్రౌతులు**
తిరుక్కోడిక్కావల్

**అభినందన**

శ్రీ శ్రీనివాసన్ గారు రచించిన 1108 మంత్రాలతో కూడిన గ్రంథంలో ఏ యే క్షేత్రాలలో, భగవంతుడు ఏ యే అద్భుత కార్యాలను నిర్వర్తించాడు అనే వివరాలు చోటు చేసుకున్నాయి. శ్రీ దీక్షితులగారి కృతిలో స్థలమహిమ, తీర్థమహిమ, కటాక్షమహిమలన్నీ ఉన్నాయి. అదే విధంగా శ్రీ శ్రీనివాసన్‌గారు ఈ గ్రంథంలోను వివరించారు. వీటిని చదవడం, వినడం ఆనందదాయకం. వీటిని పఠించి లేదా విని శ్రీమన్నారాయణుని అనుగ్రహాన్ని పొందుదాం. భక్తిరసానుభవం అందరూ పొందాలనే సదాశయంతో గ్రంథాన్ని రచించిన శ్రీ శ్రీనివాసన్‌గారు దీర్ఘాయుస్సుతో పరిఢవిల్లాలని శ్రీభూదేవి, నీళాదేవి సమేత శ్రీమన్నారాయణుని ప్రార్థిస్తున్నాను.

**కె.యన్.రామమూర్తి.**



**నావల్ పాక్కమ్ వరదతాతాచార్యులవారు**
వేదవేత్త - ఉపన్యాసశేఖరులు
పాత నెం: 8; కొత్త నెం : 15, మాంగాడు స్వామి వీధి
నుంగంబాక్కం, చెన్నై - 34.

శ్రీ

**ఆశీస్సు**

ధరణియెల్ల ప్రస్తుతించు
పరమాత్ముని
దయాసింధు వన; ఉన్నతి గని
శ్రీనివాసా!
ఘనశ్యాముని, కమలనయనుని
అనుగ్రహ వీక్షణంబున
శ్రీమన్నారాయణ ప్రియభక్తుడవై
జీవించవోయి విశిష్టుడవై

## నారాయణుని మున్నుడి

### (నన్ను సృజించిన వాని ముందుమాట)

ప్రపంచం నాశనమవుతున్న వేళ జీవాత్మలన్నీ పరమాత్మలో లీనమవుతున్నాయి. నారాయణుడే మళ్ళీ ప్రపంచాన్ని సృష్టిస్తాడు. అందుకే నారాయణ మంత్రమనే ఈ గ్రంథానికి నా మాట అని కాని రచయిత మున్నుడి అని కాని పేర్కొనక అన్నిటినీ సృజించే భగవంతుని మున్నుడి అన్నాను. చతుర్యుగాలన్నింటా జీవాత్మలను సృష్టించడం, రక్షించడం పరమాత్ముడైన నారాయణుని కృత్యాలు. ఇచ్చేవాడూ అతడే. పరిగ్రహించేవాడూ అతడే.

దుష్టశిక్షణ, శిష్టరక్షణ గావించడానికి భగవంతుడు పది అవతారాలు దాల్చాడు. రాక్షసులు ఘోరతపస్సు చేసి, పరమశివుని మెప్పించి వరాల నెన్నిటినో పొంది మునులను, సాధుజనులను, దేవతలను బాధించేవారు. వారిని ముట్టబెట్టడానికి భగవంతుడు నారాయణుడు ఆ యా వరాల ప్రభావాలకు అనుగుణంగా అవతారాలు దాల్చవలసిన పరిస్థితి ఏర్పడింది.

పరమభక్తుడైన ప్రహ్లాదుడు మాతృగర్భంలో ఉన్నప్పుడే నారదుడు, అతడి తల్లికి నారాయణుని మహిమల్ని చెప్పేవాడు. తల్లి నిద్రించడంతో గర్భంలోని శిశువు చక్కటి శ్రోత అయ్యాడు. ఆ పిదప ప్రహ్లాదుని సంరక్షణార్థం నరసింహావతారం ధరించవలసి వచ్చింది.

భగవత్ స్థితిలోకాక మానవుడిగానే శ్రీరాముడు అనేక సంవత్సరాలు సంచరించడం, శ్రీకృష్ణావతారంలో మహిమలెన్నిటినో ప్రదర్శించి పాండవులను రక్షించడం, గీతోపదేశం చెయ్యడం మొదలైనవి అందరికీ తెలిసిన గీతోపదేశం చెయ్యడం మొదలైనవి అందరికీ తెలిసిన విషయాలే. కలియుగంలో ఎందరో భక్తులు, సాధువులూ జీవిస్తున్నారు. మునులు, సిద్ధులు మరెందరో ఉన్నారు. అందరికీ రామ, కృష్ణ అవతారాలు ప్రీతిపాత్రల కావడంతో కొన్ని శతాబ్దాలుగా రామనామ, కృష్ణనామ జపాలు చేస్తున్నారు. పై అవతారాలన్నీ మూలపురుషుని దశావతారాల లోనివే. క్రీ.శ. 10,11



శతాబ్దాలలో జీవించిన వారు భగవద్రామానుజాచార్యులు. వీరు బహిరంగంగా ఉపదేశించిన తర్వాతే నారాయణమంత్రం పరమ విష్ణుభక్తులకు సైతం తెలిసింది. అంతకు పూర్వం ప్రభవించిన ఆళ్వార్లు కూడా తమ పాశురాల్లో సూచించి ఉన్నారు.

కనుక సాక్షాత్తు విష్ణుభగవానుడే తిరుమంగై (పరకాల) ఆళ్వారుకు ఉపదేశించిన అష్టాక్షరి ఓమ్ నమో నారాయణాయ అన్నదే మహామహిమాన్వితమైన మంత్రం. దీన్ని నిరంతరం జపించడం ద్వారా భక్తుడికి పరమాత్ముని కటాక్షం లభిస్తుంది. దానితో బాటు ఎన్నడూ ప్రకృతి వైపరీత్యం అతడిపై ప్రభావం చూపదు. నారాయణ మంత్రం మనదేశంలోనే కాక విదేశాలలోనూ ధ్వనిస్తూ ఉండే ప్రకృతి వైపరీత్యాలైన భూకంపాలు, సునామీలు, సముద్రాలు ఉప్పొంగడం, తుఫానులు, అగ్నిప్రమాదాలు, భయంకర వ్యాధులు మొదలైనవేవీ దరిచేరవు. అంతేకాక ప్రతిరోజు 1108 నారాయణమంత్రాలను పారాయణం చెయ్యడమో, లేదా వినడమో జరిగితే జీవితం ఆనందభరితమవుతుంది. కుటుంబాలలోని విషమ సమస్యలు పరిష్కరింపబడతాయి.

భూదేవి భగవంతుని ఆవాసమైన వైకుంఠానికి మార్గమడిగిందట. భగవంతుడి నామావళిని కీర్తిస్తూ, లేదా వింటూ ఉన్నవారికి పరముని పాదకమలాల ఆశ్రయం తప్పక లభిస్తుందని, అదే మార్గమని చెప్పబడినట్లు కైశిక పురాణంలో ఉంది. ఆ పరమ భాగవతులకు నారాయణుడు అనాయాసంగా సాయుజ్యపదవిని అనుగ్రహిస్తాడు.

నారాయణ నారాయణ నారాయణ నారాయణ

ఇట్లు

108 దివ్యదేశాల దివ్యమూర్తులు, మాతృమూర్తులు
భక్తులకు సకల భోగభాగ్యాలను
ప్రసాదించాలని ప్రార్థిస్తున్న
కి.శ్రీనివాసన్

## గీతలో కన్నయ్య

కన్నయ్య చెప్పెనెన్నొ గీతలోన - వాని
నెద నిలిపి ఆచరించవోయి జీవితాన
అన్నదమ్ములు, బంధుమిత్రాదులు
అజ్ఞాన తిమిరాన ముంచు మోహపాశాలు
పరముని స్మరణతో కర్తవ్య మాచరించు
తత్ఫలము నాతనికె సమర్పించు
ఎవరేమి యొనరించిన నాతడెఱుగు
తలపుల కనుగుణముగ ఫలముల నొసగు.

- శ్రీ హరిదాస్ గిరి స్వాములు



## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆళ్వార్ల నారాయణ స్తుతులు | 1 |
| 2. | నారాయణ మంత్రం -108 దివ్యదేశాల స్తుతులు | 21 |
| 3. | దివ్యదేశాల పట్టిక | 57 |
| 4. | భగవద్రామానుజులు | 73 |
| 5. | నవగ్రహాలు - దశావతారాలు | 104 |

## 1. ఆండాళ్ నారాయణుడు

నెలయో మార్గశిరము, నిండుజాబిలి సుదినము
జలకమాడ నెంచునెటి తొడవుల నెలతలార!
సిరుల చెలగు వ్రేపల్లె సంపన్న బాలలార!
శాతశూలి క్రూరవర్తనుడౌ నందగోపుని తనయుండు
సొబగు కనుల యశోదమ్మ సింగంపుకొదమ
కారుమేని కెంపుకనుల ఇన శశివదనుండు
నారాయణుండు, నయముల గూర్చు మనకే
లోకులెల్లరు మెచ్చ, నోము నోతము రారండు!

– తిరుప్పావై

## 2. శ్రీమన్నారాయణుడు మంగళాశాసనము

దేహాత్మభ్రాంతి నశించిన వాడై, ఆభరణ తుల్యమగు
తిరుక్కోట్టియూరు వాసులకు స్వామియై, అభిమానధనుడై
చెలగు శెల్వనంబివలె, శ్రియఃపతీ! దాసుడనైన నేను
సర్వవిధముల పవిత్రుడవైన నిన్ను, అష్టాక్షరియైన

'ఓమ్ నమో నారాయణాయ' యను మంత్రముతో, పలు దివ్యనామముల ననుసంధించి మంగళాశాసనము చేయుచున్నాడను.

పవిత్రునికి, పరమపదనివాసునికి, శార్ఙ్గమును స్వాధీనపరచుకొనిన వానికి, శ్రీ విల్లిపుత్తూరు నందవతరించిన విష్ణుచిత్తుడు మంగళము కలుగవలెనని నుడివిన పాశురముల ననుసంధించుట కిది మంచి సమయమని భావించెడువారు పరమాత్మునిదరి జేరి చిరకాలము మంగళాశాసనము చేయుదురు.

–పెరియాళ్వార్ల తిరుమొళి

## 3. నమ్మాళ్వార్ (పరాంకుశాళ్వారు) నారాయణుడు

ఏడులోకముల కేలిక, నిగమాళివేద్యుడు,
సర్వకర్మఫలప్రద సమర్థుడు, సద్గుణాలయుడు,

సకల దేవమునిగణ స్తుతిపాత్రుడు,

గజదంతైక విభేది, మాధవుడు నారాయణుడే మత్ప్రభుండు

– తిరువాయ్ మొళి

**4. నారాయణుని కీర్తించిన తిరుమళిసై (భక్తిసార) ఆళ్వారు**

మోక్షము నొందు మార్గమెఱుగక, నిరాహారులై, మేనులు శుష్కింప, అస్థిపంజరములగుచు, దీర్ఘకాలము తపమాచరించుచు (శరీరమున్నంతకాలము పరిమితముగ) భుజించి సంచరించు జనులారా! మోక్షమునకు ఉపాయమైనవాడు, వేదములచే తొలివేల్పుగ కీర్తింపబడినవాడు, నిత్యసూరులకు ఇష్ట వస్తువై పరగువాడు నారాయణుడే (అని గ్రహించి)

– నాన్ముగన్ తిరువందాది

**5. భూదత్తు (భూతయోగి) ఆళ్వార్ల నారాయణుడు**

నిశ దరిచేరని పగటికాలముగ ప్రవర్తిల్లు గొప్పప్రభావమును గాంచితిని, ఆ విధముగ శ్రీమన్నారాయణుడను (అస్తమించని) సూర్యుని దర్శించితిని. కలలో (మదిలో) దోచు సాక్షాత్కారమున కంటె స్వచ్ఛముగ చూచితిని. దేదీప్యమానముగ ప్రకాశించు శ్రీసుదర్శన చక్రమును కలిగిన వాడతడు. మిరుమిట్లు గొలుపు చరణములు గల స్వామి యాతడు. పరమపదమునందు కొలువుతీరిన జ్యోతిర్మయమగు ఆ తిరుమేనిని స్పష్టముగ దర్శించగలిగితిని

– రెండవ తిరువందాది

**6. పొయ్‌గై (సరోయోగి) ఆళ్వారు**

చుట్టు ముట్టిన ప్రబల పాపసముచ్చయమును గని భయకంపితుడ నయితిని. పాపముల నశియింపజేసి, ఉజ్జీవించుట కొరకు నీదు దివ్యచరణాల నాశ్రయించితిని. ఆశ్రయించి శాస్త్రరూపము నందుండు సుందరహారమును గ్రహించి, ప్రణామ మాచరించి, అష్టాక్షరి మంత్రమును వాఙ్మాలను కూర్చితిని

– మొదటి తిరువందాది



**7. పేయ్ (మహదాహ్వయ) ఆళ్వారు**

ఓ మనసా! పలు దివ్యనామములు ననుసంధించి, శ్రేష్ఠమగు నారాయణ నామమును ఉచ్చరించి, కరముల మోడ్చి అంజలి ఘటించెదము. మనమా! నన్ననుసరింపుమా! ప్రళయకాలమున భూమిని తనలో దాచుకొని, సృష్టిసమయమున వ్యక్తమొనరించువాడు, తుమ్మెదలు చేరి రొదచేయు తులసీమాలను ధరించినవాడగు శ్రీకృష్ణుని మాత్రమే కనులు దర్శింప ఆనందించెదము.

– మూడవ తిరువందాది

**8. కులశేఖర ఆళ్వారు**

చిత్రకూటమునందు మహాబలుడు మారుతి గొలువ, దశరథపుత్రుడై ప్రభవించి, ధరణినేలి పరమపదము జేరిన రఘూత్తముని గాథను – మహోన్నతపాలన గావించు సుస్థిరయశోమూర్తి చోళరాజగు (ఉరయూరు పాలకుడైన) కులశేఖరుడు తమిళమున సొంపైన మాలలుగ పాశురముల లిఖియించె. వీనిని పఠించెదువారు దేహాంతమున శ్రీహరి చరణముల నాశ్రయించెదరు.

– పెరుమాళ్ తిరుమొళి

**9. తొండరడిప్పొడి (విప్రనారాయణుడు) ఆళ్వారు**

మరకతమణి పర్వత నిభ శరీరా!

ప్రవాళ సమానాధర! అరుణాక్ష! గోపగోపికోద్ధరణ!

మురారి! రంగపురాధివాస! అని పాడుచు పరవశించెదు నేను, ఇంద్రలోక మేలు వైభవమైనను కోరనెపుడు.

– తిరుమాల.

## కనుగొంటిని నారాయణ మంత్రము

ఉన్నత కులము నొసగు, కలిమినొసగు,
ప్రారబ్ధముల నశింపజేయు,
పరమపదప్రాప్తి ననుగ్రహించు,
అమేయసేవాధర్మ సుఖమును ప్రసాదించు,
పరమానందానుభవ శక్తి నొసగు,
మాతృమూర్తికంటె శుభముల సమకూర్చు,
దాస్యభావమనెడు పెన్నిధిని చూపించు –
నారాయణా యను నామమును కనుగొంటిని.

– తిరుమంగై (పరకాల) ఆళ్వారు తిరుమొళి

## శ్రీ కంచి మహాస్వాములు



శ్రీ జయేంద్ర సరస్వతి స్వాములు





శ్రీ విజయేంద్ర సరస్వతి స్వాములు



సాటిలేని ఒప్పిలియప్పా (ఆకాశనగరి) నారాయణా!
దీపస్తంభమై ఒప్పెడి నారాయణా!



అళగర్ ఆలయ (వృషభాద్రి) సుందరమూర్తి నారాయణా!
ఏఱునదిగి వచ్చెడి అందమైన నారాయణా!



తిరువళ్ళిక్కేణి (కైరవిణీ తటం)లో నారాయణా!
శ్రీపార్థసారథియై కొలువున్న నారాయణా!



అహోబిలమందలి లక్ష్మీనరసింహా! నారాయణా!
ప్రహ్లాదుని అనుగ్రహించిన దైవమా! నారాయణా!



తిరువిడందై (వరాహపురి) వరాహమూర్తీ! నారాయణా!
కల్యాణ వరమొసగుమా నారాయణా!



తిరువట్టాఱు (పరశురామక్షేత్ర) ఆదికేశవా నారాయణా!
అసురుడైన కేశిని సంహరించిన నారాయణా!



శ్రీ విల్లిపుత్తూరు రంగమన్నారుస్వామి నారాయణా!
తిరుప్పావై (గోదాదేవి) కరముపట్టిన నారాయణా!



తిరుక్కణ్ణాంగుడిలోన (కృష్ణారణ్యమున) లోకనాథా! నారాయణా!
మునుల ప్రేమపాశమున బద్ధుడవైన నారాయణా!



తిరుప్పార్థన్ (పార్థస్థలం) ఆలయాన కొలువున్న నారాయణా!
పార్థుని అనుగ్రహించిన నారాయణా!



కాంచీపురమందలి వరదరాజా నారాయణా!
గరుడ వాహనారూఢా! నారాయణా!



వైద్యవీర రాఘవా! నారాయణా!
రోగములనెల్ల బాపునట్టి నారాయణా!



తిరువనంతపురమందలి అనంతపద్మనాభా! నారాయణా!
ఆదిశేషునిపై పవ్వళించిన స్వామి నారాయణా!



బదరీక్షేత్రాన బదరీనారాయణ నారాయణా!
అష్టాక్షరి మంత్రమా నారాయణా!



నుంగంబాక్కమందు అనుగ్రహించు నారాయణా!
ప్రసన్న వేంకటేశ్వరా నారాయణా!

## నారాయణ మంత్రం

**108 దివ్యదేశ గీతాలు**

**1108 నారాయణ మంత్రాలు**

పంచహస్తుని, హస్తిముఖుని
ఇందుమండలనిభ నిర్మలుని
నందికేశ్వర ప్రియుని, జ్ఞానమూర్తిని
మది నిలిపి తత్పదము గొలిచెద నేను

| | | | |
|---|---|---|---|
| ఓమ్ | నమో | నారాయణ | |
| ఓమ్ | నమో | నారాయణ | |
| ఓమ్ | నమో | నారాయణ | |
| ఓమ్ | నమో | నారాయణ | |
| నారాయణ | నారాయణ | నారాయణ | నారాయణా |
| నారాయణ | నారాయణ | నారాయణ | నారాయణా |
| నారాయణ | నారాయణ | నారాయణ | నారాయణా |
| నారాయణ | నారాయణ | నారాయణ | నారాయణా (20) |
| ఓమ్ | నమో | నారాయణ | |
| ఓమ్ | శ్రీమన్ | నారాయణ | |
| ఓమ్ | లక్ష్మీ | నారాయణ | |
| ఓమ్ | హరి | నారాయణ | |
| నారాయణ | నారాయణ | నారాయణ | నారాయణా |
| నారాయణ | నారాయణ | నారాయణ | నారాయణా (32) |
| ఓమ్ | నమో | నారాయణ | |
| ఓమ్ | శ్రీమన్ | నారాయణ | |

ఓమ్ వేద నారాయణ
ఓమ్ నరనారాయణ

నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (44)

ఓమ్ నమో నారాయణ
ఓమ్ శ్రీమన్ నారాయణ
ఓమ్ సూర్య నారాయణ
ఓమ్ రామ నారాయణ

నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా 56)

ఓమ్ నమో నారాయణ
ఓమ్ శ్రీమన్ నారాయణ
ఓమ్ దేవ నారాయణ
ఓమ్ బాల నారాయణ

నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా 68)

ఓమ్ నమో నారాయణ
ఓమ్ శ్రీమన్ నారాయణ
ఓమ్ భద్రి నారాయణ
ఓమ్ రంగ నారాయణ

నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా 80)



ఓమ్ నమో నారాయణ
ఓమ్ శ్రీమన్ నారాయణ
ఓమ్ సత్య నారాయణ
ఓమ్ వెంకట నారాయణ

నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా 92)

నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (108)

1. కొఱతల నెల్ల తీర్చెడి దేవా నారాయణా
ఏడుకొండల స్వామీ నారాయణా
గురువై వచ్చెదవు నారాయణా
గురువాయూరు నాథా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (120)

కోరిన వెల్ల ఇచ్చెడి దేవా నారాయణా
కేశవ, పురుషోత్తమా నారాయణా
మైలాపూరు మాధవా నారాయణా
మంగళ జీవిత ప్రదా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (132)

2. శ్రీరంగనాథా నారాయణా
శ్రీల నొసగెదవు నారాయణా

ముగప్పేరు శ్రీనివాసా నారాయణా
పూర్ణచంద్రమా, ముకుందా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (144)

3. వైద్యవీరరాఘవా నారాయణా
రోగముల బాపెడు నారాయణా

4. కాంచీపురమందలి వరదా నారాయణా - గరుడ
వాహనముపై వచ్చెదవోయి నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (156)

5. తిరువల్లిక్కేణి (కైరవిణీతట) వాసా నారాయణా
శ్రీపార్థసారథియై వెలసిన నారాయణా
నుంగైయందు అనుగ్రహించెడు నారాయణా
ప్రసన్న వేంకటేశ్వరా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (168)

6. తిరువిడందై (వరాహపురి) వరాహస్వామి నారాయణా
వివాహ వరమొసగుమయా నారాయణా

7. శ్రీ విల్లిపుత్తూరు రంగమన్నారు నాథా నారాయణా
తిరుప్పావై (గోదాదేవి) పాణిగ్రహణ మొనర్చిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (180)

8. అళగర్ ఆలయ చోరనాథా నారాయణా
నదిని దాటి వచ్చెడి సుందరుడా నారాయణా



9. తిరుప్పుల్లాణి (దర్భశయను) జగన్నాథానారాయణా
శ్రీచరణములే శరణమయ్యా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (192)

10. అరిమేయ విణ్ణగరమున (సిద్ధాశ్రమపు) నారాయణా
కూడమాడుం కూత్తప్పిరాన్ స్వామి నారాయణా

11. మండూక మహర్షి కీర్తించిన నారాయణా
తిరు అంబిల్ (బ్రహ్మపురి) సుందరనంబీ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (204)

12. తిరు ఆదనూరు (నరసింహపురి)నందు వెలుగొందు నారాయణా
కామధేనువు నర్చించిన నారాయణా

13. తిరు ఇందళూరు (సుగంధవన) నివాసా నారాయణా
చంద్రశాప నివారకా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (216)

14. హరశాప విమోచనా నారాయణా
తిరుక్కండియూరు (పంచకమలక్షేత్ర) లోకనాథా నారాయణా

15. తిరుక్కణ్ణాం గుడిలోన (కృష్ణకుటి) లోకనాయకా నారాయణా
ముని ప్రేమపాశబద్ధుడా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (228)

16. తిరుక్కణ్ణ పుర (శ్రీకృష్ణపుర) మందలి శౌరీ నారాయణా
వికటాక్ష సంహారకా నారాయణా

17. తిరుక్కణ్ణమంగై (శ్రీకృష్ణపుర) భక్తవత్సలా నారాయణా
శ్రీ లక్ష్మీపాణిగ్రహణా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (240)

18. ఉత్తమర్ ఆలయ పురుషోత్తమా నారాయణా
ఉన్నత జీవితమొసగెడు నారాయణా

19. కపిస్థలమందలి గజేంద్రనాథా నారాయణా
గజేంద్ర మోక్షప్రదాతా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (252)

20. తిరుక్కావళంబాడి (తాలవన) గోపాలకృష్ణ నారాయణా
పారిజాతవనమును నిలిపిన నారాయణా

21. తాడాళనాలయ శ్రీవిక్రమమూర్తీ నారాయణా
వామపాదమునెత్తి నింగిని కొలిచిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (264)

22. శంఖచక్రాదుల కరముల దాల్చిన నారాయణా
సారంగపాణియై కొలువున్న నారాయణా

23. ఆడుతురై నివాసా! జగద్రక్షకా నారాయణా
కావేరి నది సంరక్షకా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (276)

24. తిరుక్కోళి సుందరరాజా నారాయణా
వరరూపము దాల్చిన నారాయణా



25. చిదంబరమున కొలువున్న గోవిందరాజా నారాయణా
అమరత్వము నందించెడు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (288)

26. పక్షిరాజునకభయ మిచ్చిన పరంధామా నారాయణా
తిరుచ్చిఋపులియూరు (వ్యాఘ్రపురి) కరుణాసాగరా నారాయణా

27. తిరుచెంబన్‌సెయ్‌కోయిల్ (స్వర్ణమందిర) వరప్రదాతా నారాయణా
శ్రీరామ దోషనివారణా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (300)

28. తిరుచ్చేత్తై (సారక్షేత్ర) సారనాథా నారాయణా
వేదపరిరక్షణ నారాయణా

29. తంజైమామణికోయిల్ (పరాశరక్షేత్ర) నీలమేఘా నారాయణా
రాక్షస వినాశకరా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (312)

30. పాంచజన్య పరిగ్రహీతా నారాయణా
తలైచ్చంగాడు (శంఖపుర) నాణ్‌మదియ నారాయణా

31. తిరుత్తెట్రియంబల లక్ష్మీరంగా నారాయణా
రాజయోగానుగ్రహ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (324)

32. సర్వదేవస్తుత దేవాధిదేవా నారాయణా
తిరుత్తేవనార్‌తొగై (మాధవపురి) దేవనాయకా

33. నాదన్ ఆలయవాసా నారాయణా
నందిదేవ శాపహరా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (336)

34. తిరునిన్డవూర్ (లక్ష్మినిలిచినచోటు) నంబీ! నారాయణా
నంబిక్కైనాచ్చియార్ (జగజ్జనని) నాయకా

35. తిరునాగై (నాగపట్టణం) ఆవాసా నారాయణా
భక్తధ్రువ పాలకా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (348)

36. తిరుపార్థన్‌పళ్ళి (పార్థస్థలము) లోన కొలువున్న నారాయణా
పార్థుని నేలిన నారాయణా

37. తిరుప్పుళ్ళం బూదంకుడి (భూతపురి) సదనా నారాయణా
జటాయు ముక్తి ప్రదాతా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (360)

38. తిరుప్పేర్ నగర్ (ప్రేమపురం) పూపప్రియ రంగనాథా నారాయణా
ఉపరిచరవసు శాపనివారణా నారాయణా

39. తిరుమణిక్కూడపు (శ్రమణికూటపు) ఆలయాన నారాయణా
దినకరప్రకాశ స్వీకరణా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (372)

40. తిరుమణిమాడపు (నాగపురి) మందిరమందలి నారాయణా
పరమశివ పరమానంద కారకా నారాయణా



41. పురుషోత్తమ పురాలయవాసా నారాయణా
ఉపమన్యువుకు క్షీరమొసగిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (384)

42. తిరువళుందూరు (కృష్ణారణ్య) దేవాధిరాజా నారాయణా
కృష్ణమూర్తిగ కృపజూపు నారాయణా

43. తిరువాలి – తిరునగరి (లక్ష్మీనరసింహపురి – శ్రీపురి) నిలయా నారాయణా
వయాలాళి మాణవాళా వేదనాథా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (396)

44. నిరుపమాన ఒప్పిలియాప్పా (తులసివననాథ) నారాయణా
దీపస్తంభమున నలరారు నారాయణా

45. తిరువెళ్ళంగుళం (శ్వేతహ్రదం) శ్రీనివాసా!
పర్వతనాథ సోదరా!
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (408)

46. తిరువెళ్ళక్కై (శ్వేతగిరి) పుండరీకాక్షా నారాయణా
మార్కండేయనుతా నారాయణా

47. మయుని ననుగ్రహించిన దేవా నారాయణా
తిరువెళ్ళియంగుడి (భార్గవపుర) శ్రీరామా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (420)

48. తిరువైగుంట విణ్ణగర (శ్రీవైకుంఠ ఆకాశనగరి) నారాయణా
వైకుంఠనాథుడివై ప్రకాశించెడి నారాయణా!

49. తిరుక్కోవిలూర్ (శ్రీగోపాలపుర) త్రివిక్రమ రూపా!
దాసులపై దయావృష్టి కురిపించు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (432)

50. శ్రీవహీంద్ర పురాధివాసా! దేవనాయకా నారాయణా
శేష తీర్థమునొసగిన స్వామీ నారాయణా

51. తిరు అట్టయపురము (అష్టభుజి) నందు నారాయణా
ఆదికేశవా! మహాదేవా నారాయణా!
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (444)

52. తిరుఊరగ (కాంచీపుర)మందు ముల్లోకాల గొలిచిన దేవా నారాయణా
భువనములకెల్ల భుక్తి నొసగు నారాయణా

53. మహాబలి పురమున విలసిల్లెడు నారాయణా
స్థలశయనాకృతి దాల్చిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (456)

54. తిరుక్కడిగై (చోళసింహ(లింగ)పురి) భక్తవత్సలా నారాయణా
క్షణకాలమున సాక్షాత్కరించెడు నారాయణా

55. తిరుక్కళ్వనూరు (కాంచీపుర) శుభరూపా నారాయణా
చోరుడన గణుతికెక్కిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (468)

56. తిరుక్కారగమందలి (కంచి) కరుణాకరా నారాయణా
దయార్ద్ర హృదయా నారాయణా



57. తిరుక్కారర్ వానం (కంచి) చోరనాథా నారాయణా
కరుణామృతము కురిపించుమా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (480)

58. తిర్తుత్తణ్పావు (కంచి) నందలి దివ్యప్రకాశమా నారాయణా
దీపప్రకాశుడవై నెగడొందు నారాయణా

59. తిరునిలాత్తింగళ్ తుండ (చంద్రచూడ) మున నారాయణా
ఊరేగు చంద్రచూడామణి నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (492)

60. తిఋనీర్మలై యందు ముత్తెఅగుల చెలగెడి నారాయణా
జలవర్ణా, నీలమేఘశ్యామా నారాయణా

61. తిరువెఃగావు నందుండు దివ్యజ్యోతి స్వరూపా నారాయణా
సత్యవాక్పాలకా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (504)

62. తిరువేళుక్కైయందుండు సుందరసింహా నారాయణా
యోగనరసింహా నారాయణా

63. తిరుప్పాడగము (కంచి) నందలి పాండవదూతా నారాయణా
విశ్వరూపుడవై కరుణించిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (516)

64. తిరుపుట్కుళి (శ్రీగృధ్రసరోవరం) విజయరాఘవా నారాయణా
కరుణాదీధితుల ప్రసరింపజేయు నారాయణా

65. తిరునిన్రవూరి భక్తవత్సలా నారాయణా
భక్తుల బ్రోచెడు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (528)

66. తిరుపరమేశ్వర విణ్ణగరమునందు పొలుచు నారాయణా
భుజంగశయనాకృతిని దాల్చిన నారాయణా

67. తిరునీరగ (కంచి) మందలి జగదీశ్వరా నారాయణా
అక్రూరుని కటాక్షించిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (540)

68. తిరుప్పవళవణ్ణవై (శ్రీపవళవర్ణుడివై) విలసిల్లు నారాయణా
బ్రహ్మకృత యాగరక్షకా నారాయణా
మరకత వర్ణ పరమ స్వరూపా నారాయణా
పాదారవిందములకు వందనమయ్యా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (552)

69. దేవప్రయాగలోకొలువున్న మకరందామృతమా నారాయణా
నీలమేఘశ్యామా నారాయణా

70. గండకీ నదీ తీరమందలి నారాయణా
సాలగ్రామ మూర్తియైన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (564)

71. అహోబిలమునందుండు లక్ష్మీనరసింహా నారాయణా
ప్రహ్లాదానంద ప్రదా నారాయణా



72. ద్వారకాపురాధినాథా నారాయణా
భక్తమీరాబాయి నుద్ధరించిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (576)

73. నైమిశారణ్యమున పొలుపొందు దివ్యామృతమా నారాయణా
శ్రీహరియై విరాజిల్లు నారాయణా

74. తిరుపతిక్షేత్రాన సాక్షాత్కరించు పరమ పురుషా నారాయణా
వాసుదేవ, ప్రత్యక్షదైవమా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (588)

75. మధురాపురి బాలకృష్ణ స్వరూపా నారాయణా
సత్యభామా వల్లభా నారాయణా

76. బదరీనాథ్ పుణ్యస్థలిలోనుండు భద్రినారాయణా నారాయణా
అష్టాక్షరి మంత్రమా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (600)

77. అయోధ్యాపురాధిపతీ నారాయణా
అమరదుఃఖహరణా నారాయణా

78. గోకుల మందలి నవమోహనకృష్ణా నారాయణా
గోపాలా! గోవర్ధనా! నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (612)

79. తిరుమలేశ! బాలాజీ! నారాయణా
గోవిందరాజా! వేంకటేశా నారాయణా

తిరుక్కడిత్తానం శ్రీఅద్భుత నారాయణా నారాయణా
ఘడియలో ననుగ్రహించు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (624)

80. తిరుక్కట్కరై (మరుత్తటి) ఆవాసా! నారాయణా
ఫలముల ప్రసాదించిన నారాయణా

81. తిరుచ్చెంగనూరు (సారభపురం) శ్రీబాలకృష్ణా నారాయణా
వేల్పులునెల్ల తండ్రివలె కాపాడిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (636)

82. తిరునావాయి (నవపురం) వాసాముకుందా నారాయణా
గజేంద్రునికి సాక్షాత్కరించిన నారాయణా

83. తిరుప్పులియూరు (శార్దూలనగర్) మాయావి! నారాయణా
దుష్టశక్తి నాశకా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (648)

84. తిరుమూళిక్కళం (శ్రీమూలధామ) పరంధామా నారాయణా
ముక్తి ప్రదాయకా నారాయణా

85. తిరువణ్ పరిసార (రమ్యస్థల) మందలి నారాయణా
తిరుక్కుఱప్పయై (వేంకటాచలపతివై) అలరారు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (660)

86. తిరువణ్ వండూరు నందు వెలసిన శ్రీహరీ! నారాయణా
సత్పదార్థ జ్ఞానమొసగు నారాయణా



87. తిరువల్ల వాళ్ నిలయా శ్రీవల్లభా నారాయణా!
డోలాకాసుర సంహారా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (672)

88. తిరువనంతపురసదనా! అనంతపద్మనాభా! నారాయణా
ఆదిశేషశయనా నారాయణా

89. తిరువాట్టాఱు (పరశురామక్షేత్ర) ఆదికేశవా నారాయణా
కేశిని మట్టుపెట్టిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (684)

90. తిరువాఱన్విళై (సమృద్ధిస్థలం) తిరుక్కుఱళప్పా నారాయణా
పార్థసారథియై సాక్షాత్కరించిన నారాయణా

91. తిరువత్తువక్కోదు (విద్వత్పూరు) పరాత్పరా నారాయణా
ఉయ్యవంద పెరుమాళ్ స్వామీ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (696)

92. తిరుక్కుఱుగూరునందలి ఆదినాథా నారాయణా
విధాతకు గురువైన నారాయణా!

93. తిరుక్కుళందై యందలి చోరనాథా నారాయణా
రాక్షస సంహారా! శిష్టదుఃఖహరా! నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (708)

94. తిరుక్కుఱుంగుడి (కురంగనగర) నంబీ నారాయణా
తిరుమంత్రోపదేశమొనర్చిన నారాయణా

95. తిరుక్కూడలూరునందలి సుందరా నారాయణా
వల్లభదేవమోక్షదాతా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (720)

96. తిరుక్కోట్టియూరు (గోష్ఠీపుర) శేషశయనా నారాయణా
దేవ, ముని తతి స్తుతా నారాయణా

97. తిరుక్కోళూరు (మహానిధిపురి) మహానిధి రక్షక స్వామీ నారాయణా
కుబేరశాప విమోచనా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (732)

98. తిరువరమంగై (తోతాద్రి) వానమామలై నారాయణా
నాంగునేరి తోత్తాద్రినాథా నారాయణా

99. తిరుత్తంగల్ (లక్ష్మివిడిసిన) స్థానక నారాయణా నారాయణా
సిరి తపమునను(గహించిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (744)

100. తిరుత్తొలైమంగళ (ధ్వనిమంగళ) మందలి శ్రీనివాసా నారాయణా
అరుణకమలార్చిత నారాయణా

101. తిరుప్పుళియంగుడి (చించాకుటి) భూపాలకా నారాయణా
భూదేవి కోపమునుపశమింపజేసిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (756)

102. తిరుప్పేరై (నామపురం) ఆలయాన మేఘవర్ణా నారాయణా
వరుణ భగవానునకు వరమొసగిన నారాయణా



103. తిరుమెయ్యమ్ (సత్యగిరి) సత్యమూర్తీ నారాయణా
ఆదిశేషుడు కాపరి యయ్యెను నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (768)

104. తిరుమోగూరు కాళమేఘనాథా నారాయణా
మోహిని అవతారమెత్తిన నారాయణా

105. ఆదిశేషుడు ఛత్రమై నెగడిన నారాయణా
తిరువరగుణమంగై విజయాసనా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (780)

106. శ్రీవైకుంఠ మందిరాన చోరశిఖామణి నారాయణా
భక్తునికై దొంగవైన నారాయణా

అష్టలక్ష్మి కొలువైన ఆలయాన నారాయణా
లక్ష్మీనారాయణాఖ్యతో అభయమొసగు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (792)

107. శ్రీ శ్రీక్షీరాబ్ధి నాయకా నారాయణా
శ్రీదేవి, భూదేవి నీపాదాల చెంత నారాయణా

108. వైకుంఠమందు పరమపద నాథా నారాయణా
ముక్తులకు సాయుజ్యమొసగు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (812)

హృదయకమలమందు నిత్యనివాసా నారాయణా
వెతలను రూపుమాపు నారాయణా
కోటిసూర్య ప్రకాశా నారాయణా
సంతృప్త జీవన ప్రదాతా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (824)

పూవిరుందవల్లి (పూనమల్లి) వరదరాజా నారాయణా
కరుమారి (శక్తిదేవత) సహోదరా నారాయణా
వళసరవాకమందలి (చెన్నై) వేంకటేశా నారాయణా
అసంఖ్యాక వనరుల నొసగిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (836)

కాట్టుమన్నార్ ఆలయ రాజగోపాల నారాయణా
నాలాయిర దివ్యప్రబంధ నాయకా నారాయణా
గుణశీలమందలి ప్రసన్న వేంకటేశ్వరా నారాయణా
కొఱతల దీర్చెడు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (848)

సింగప్పెరుమాళ్ ఆలయమందలి నారాయణా
పాటలాది నరసింహదేవా నారాయణా
సింగరి మందిరమున లక్ష్మీ నరసింహ నారాయణా
ప్రహ్లాదునకు ప్రసన్నమైన హరీ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (860)



శ్రీనారాయణ పురాధినాయకా నారాయణా
వేదనారాయణ స్వామి నారాయణా
తిరుమళిసై జగన్నాథ దేవ నారాయణా
భృగు మహర్షి పూజితా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (872)

తిరువలంచుళి సుందరరాజ నారాయణా
ఇంద్రుని రోగమును బాపిన నారాయణా
తిరువెణ్ణెయ్ నల్లూరులో కొలువైన నారాయణా
వైకుంఠనాథుడవై నెలవున్న నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (884)

తిల్లైవనమునందు కటాక్షించు నారాయణా
వీరకోదండ రాముడివైన నారాయణా
నామక్కల్లునందు దర్శనమొసగు నారాయణా
నరసింహ స్వామియై పాలించు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (896)

పాత చీవరమునందు ఆసీనుడైన నారాయణా
లక్ష్మీనరసింహస్వామి నారాయణా
పళ్ళికొండానే ఆలయమునందుండు నారాయణా
ఉత్తరరంగనాథ స్వామి నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (908)

మధురాంతక కోదండరామా! నారాయణా
తటాక రక్షకా నారాయణా
వడువూరున సుందరరూపా నారాయణా
కోదండరామా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (920)

మలైవైయావూరిలో స్థానక నారాయణా నారాయణా
ప్రసన్న వేంకటేశా నారాయణా
మలైకోట (పర్వతదుర్గం)లోని నరనారాయణా నారాయణా
వజ్రకిరీట సేవనొసగు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (932)

తెన్‌కని దుర్గపు దైవమా నారాయణా
మృగయా వినోదమునకలరు నారాయణా
రాజమన్నారు గుడిలోని ప్రభూ నారాయణా
వాసుదేవుడవై వరమొసగు
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (944)

శ్రీపెరుంబూదూరు ఆదికేశవా నారాయణా
భూతగణము శాపతాపము నణచిన నారాయణా
శ్రీముష్ణ భూవరాహస్వామి నారాయణా
హిరణ్యాక్ష సంహర్తా వసుంధరోద్ధారకా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (956)



తిరుమలక్షేత్ర వరాహమూర్తీ నారాయణా
భూలోకమునందు కుటుంబమునిచ్చు నారాయణా
తెన్నాంగూరుదేవా నారాయణా
పాండురంగా పండరినాథ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (968)

కరూరునందు కల్యాణ వేంకటరమణా నారాయణా
స్వయంవ్యక్త పర్వత దయాళువా నారాయణా
ఆవరణి అనంత నారాయణా నారాయణా
అఖిల జగతికి భుక్తినొసగు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (980)

పూవరసన్ కుప్పం లక్ష్మీనరసింహా, నారాయణా
సప్తర్షుల ప్రార్థనతో చలించిన నారాయణా
శ్రీభువన శ్రీదైవ నాయకా నారాయణా
ఇద్దరు దేవేరులతో మసలు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (992)

పరిక్కల్ నరసింహా నారాయణా
కనకవల్లితో వేంచేయు నారాయణా
ఉడుపియందుండు శ్రీబాలకృష్ణా
మాధ్వులర్చించు దేవదేవా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1004)

మంగళగిరిలో వెలసిన పానకాలస్వామి నారాయణా
పానకమును భక్తులకొసగు నారాయణా
సింహాచలమందు వరాహనరసింహా నారాయణా
సనకమహర్షి అర్చించిన దేవా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1016)

శ్రీకూర్మమున తేజరిల్లు కూర్మనాథా నారాయణా
తాబేలు ఆకృతిలో కటాక్షించు నారాయణా
ఉజ్జయిని నగరాన శ్రీకృష్ణా నారాయణా
గురుదక్షిణ నొసగిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1032)

పూరీజగన్నాథస్వామీ నారాయణా
పురుషోత్తమక్షేత్రనివాసా నారాయణా
పండరీవరమందలి పుండరీకవరదా
ఇంద్రశాప నివారణా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1048)

మత్స్యావతార! వేదరక్షకా! నారాయణా
కూర్మావతార! సుధప్రదాతా! నారాయణా
వరాహావతార! పృథ్వీపరిరక్షకా! నారాయణా
వామనావతార! ముల్లోక వ్యాపకా నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1056)



నరసింహముగ ఆవిర్భవించిన నారాయణా
ప్రహ్లాదుని కనుగ్రహించిన నారాయణా
పరశురామావతార! ధారుణీరక్షకా! నారాయణా
శ్రీరామావతార! రాక్షససంహారా! నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1068)

బలరాముడవై భువి జనించిన నారాయణా!
మాయలెన్నొచేసిన మాయావీ నారాయణా!
కలియుగమందు ప్రత్యక్ష దైవమా నారాయణా
కల్కి అవతారమై వచ్చెదవు నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1080)

మోహినీ అవతార! భస్మాసురసంహారా!
దీర్ఘాయువుగ మసల దీవించెదవోయి నారాయణా
దశముఖ ప్రాణ హరణా నారాయణా
దశావతారముల దాల్చిన నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1092)

నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా
నారాయణ నారాయణ నారాయణ నారాయణా (1108)

**కింది 11 దివ్య తిరుపతులు తిరునాగూరుకు సంబంధించిన దివ్యదేశాలు**

తిరుక్కావళంబాడి (తాలవనం)

తిరుఅరిమేయ విణ్ణగరం (సభపురం, సిద్ధాశ్రమం)

తిరువణ్ పురుడోత్తవం (శ్రీ పురుషోత్తం)

తిరు చెంబొన్‌సెయ్‌కోయిల్ (స్వర్ణమందిరం)

తిరుమణియాడక్కోయిల్ (నాగపురి)

తిరువైగుంద విణ్ణగరం (శ్రీ వైకుంఠ ఆకాశనగరి)

తిరుదేవనార్దత్తొగై (మాధవపురి)

తిరుతెత్రియంబలం (తిరునాంగూర్)

తిరుమణిక్కూడం (శ్రీమణికూటం)

తిరువెళ్ళక్కుళం (శ్వేతహ్రదం)

తిరుప్పార్థన్‌పల్లి (పార్థస్థలం)



**ఓమ్ నమో నారాయణాయ**

పై నామావళులను ప్రతిరోజు
ఇంటిలోని పూజగదిలో శ్రీవిష్ణుమూర్తి రూపంముందు
ఆలయాలలోని విష్ణుసన్నిధిలో
పారాయణం చేసినట్లయితే
ఒకేసమయంలో నూట ఎనిమిది
శ్రీ వైష్ణవ దివ్యదేశాలలో కొలువై ఉన్న
విష్ణుమూర్తులను, దేవేరులను
పూజించిన ఫలితం దక్కుతుంది - అని
పెద్దల హితవచనం.
పారాయణం నిరాఘాటంగా కొనసాగితే
సకలదుఃఖాలు నశిస్తాయి.
ఇహపర సౌఖ్యాలు పొందవచ్చునన్నది సత్యం.
శుభంకలిగించే శబ్దం నారాయణ నామం.

### 108 శ్రీవైష్ణవ దివ్యదేశాల విష్ణుమూర్తులు, దేవేరుల దివ్యనామ అష్టోత్తరం - 108 నామావళి స్తుతులు

### చోళరాజ్యంలోని 40 తిరుపతులు

1. శ్రీరంగం శ్రీరంగనాయకి సమేత శ్రీరంగనాథ పరబ్రహ్మ పాదారవిందములకు జయము
2. తిరు అరిమేయ విణ్ణగరం శ్రీ అమృత కడవల్ల సమేత శ్రీకుడమాడుం కూత్తన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము
3. తిరు అంబిల్ శ్రీ అళగియవల్లి సమేత శ్రీవడివళగియనంబి పరబ్రహ్మ పాదారవిందములకు జయము
4. తిరుఆదనూర్ శ్రీరంగనాయకీ సమేత శ్రీ ఆండళక్కుమ్ అయ్యన్ పాదార విందములకు జయము
5. తిరు ఇందళూర్ శ్రీ పరిమళరంగనాయకీ సమేత శ్రీ పరిమళనాథ పరబ్రహ్మ పాదారవిందములకు జయము
6. తిరుక్కండియూర్ శ్రీకమలవల్లీ సమేత శ్రీహరశాప విమోచన పెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము
7. తిరుక్కణ్ణంగుడి శ్రీ ఉలగనాయగీ (లోకనాయకి) సమేత శ్రీ ఉలగనాథ (లోకనాథ) పరబ్రహ్మ పాదారవిందములకు జయము
8. తిరుక్కణ్ణపురం శ్రీ కణ్ణపురనాయకీ సమేత శ్రీశౌరిరాజ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.
9. తిరుక్కణ్ణమంగై శ్రీ అభిషేకవల్లీసమేత శ్రీ భక్తవత్సల పరబ్రహ్మ పాదారవిందములకు జయము
10. తిరుక్కరంబనూర్ శ్రీ పూర్వాదేవీ సమేత శ్రీ పురుషోత్తమ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.



11. తిరుకపిస్థలం శ్రీరమామణివల్లీసమేత శ్రీ గజేంద్రవరద పరబ్రహ్మపాదారవిందములకు జయము
12. తిరుక్కవళంబాడి శ్రీమడవరల్‌నాయకీ సమేత శ్రీగోపాలకృష్ణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము
13. చీశ్రీర్‌గాళి శ్రీ ఉలగనాయకీ సమేత శ్రీతాడాళన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము
14. తిరుక్కుడందై శ్రీకోమలవల్లీ సమేత శ్రీసారంగపాణి పరబ్రహ్మ పాదారవిందములకు జయము.
15. తిరుక్కూడలూర్ శ్రీ పద్మాసనీ సమేత శ్రీవైయంగాత్తననే (ప్రపంచరక్షకుడా) పరబ్రహ్మ పాదారవిందములకు జయము
16. తిరుక్కోళి శ్రీకమలవల్లీ సేమత శ్రీ అళగియమణవాళ (సుందరవరుడు) పరబ్రహ్మ పాదారవిందములకు జయము
17. తిరుచిత్రకూటం శ్రీపుండరీకవల్లీ సమేత శ్రీగోవిందరాజ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.
18. తిరుచ్చిఱుపులియూర్ శ్రీ తిరుమామగళ్ (శ్రీమహాలక్ష్మి) సమేత శ్రీ అరున్ మాకడల్ (అనుగ్రహ మహోబ్ధి) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.
19. తిరుచ్చెంబొన్‌సెయ్‌కోయిల్ శ్రీఅల్లిమామల్లర్ నాయకీ (మహాపద్మ) సమేత శ్రీ పెరరుళాళన్ (దయామూర్తి) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.
20. తిరుచ్చేఱై శ్రీసారనాయకీ సమేత శ్రీ సారనాథా పరబ్రహ్మ పాదారవిందములకు జయము.
21. తిరుత్తంజై మామణిక్కోయిల్ శ్రీచెంగమల (అరుణకమల) వల్లీ సమేత శ్రీ నీలమేఘ పెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

22. తిరుత్తలచ్చంగనాణ్ మదియం శ్రీతలైచ్చాంగ నాయకీ
సమేత శ్రీనాణ్‌మదియపెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

23. తిరుత్తెట్రియంబలా శ్రీచెంగమలవల్లీ సమేత శ్రీచెంగణ్
మాల్ (అరుణనేత్రుడు) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

24. తిరుత్తేవనార్‌తొగ్గై శ్రీకడల్ మగళ్ (సముద్ర తనయ) నాయకీ
సమేత శ్రీదైవనాయక పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

25. నాదన్‌కోయిల్ శ్రీసెణ్బగవల్లీ సమేత శ్రీనాదనాదన్
పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

26. తిరునత్తైయూర్ శ్రీనంబిక్కై (విశ్వాస) నాయకీ సమేత
శ్రీనత్తైయూర్‌నంబి పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

27. తిరునాగై శ్రీసౌందర్యవల్లీ సమేత శ్రీనీలమేఘ
పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

28. తిరుపార్థన్ పళ్ళి శ్రీతామరై (పద్మ)నాయకీ సమేత
శ్రీతామరైయాళ్ కేళ్వన్ (నాథుడు) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

29. తిరుప్పుళ్ళం బూదగుడి శ్రీపొట్రామరైయాళ్ (స్వర్ణపద్మం)
సమేత శ్రీవల్‌విల్ రామర్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

30. తిరుప్పేర్‌గనర్ (కోవిలడి) శ్రీ కమలవల్లీ సమేత
శ్రీ అప్పక్కుడత్తాన్ (పూపప్రియ) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

31. తిరుమణిక్కూడం శ్రీ తిరుమామగళ్ సమేత శ్రీవరదరాజ
పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

32. తిరుమణిమాడక్కోయిల్ శ్రీ పుండరీకవల్లీ సమేత
శ్రీనారాయణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.



33. తిరువణ్‌పురుషోత్తమం శ్రీపురుషోత్తమనాయకీ
సమేత శ్రీ పురుషోత్తమ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

34. తిరువళుందూర్ శ్రీ చెంగమలవల్లీ సమేత శ్రీ దేవాధిరాజ
పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

35. తిరువాలి, తిరునగరి శ్రీ అమృతకడవల్లీ సమేతశ్రీవయలాళి
మణవాళ పరబ్రహ్మపాదారవిందములకు జయము.

36. తిరువిణ్ణగర్ శ్రీభూమిదేవీ సమేత శ్రీ ఒప్పిలియప్పన్
పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

37. తిరువెళ్ళక్కుళం శ్రీ అలర్‌మేల్‌మంగై సమేత
శ్రీ శ్రీనివాస పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

38. తిరువెళ్ళత్తై శ్రీపంగయసెల్విసమేత శ్రీపుండరీకాక్ష
పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

39. తిరువెళియంగుడి శ్రీమరకతవల్లీ సమేత
శ్రీకోలమిల్లి రామ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

40. తిరువైకుంతవిణ్ణగరం శ్రీవైకుంతవల్లీ సమేత శ్రీతామరై
కన్నుడైయ పిరాన్ (పద్మాక్షుడు) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

**మధ్యదేశ తిరుపతులు - 2**

41. తిరుక్కోవలూర్ శ్రీ పూంగోవలనాయకీ సమేత
శ్రీ త్రివిక్రమ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

42. తిరువహీంద్రపురం శ్రీహేమాంబుజవల్లి తరంగముఖనందినీ
సమేత దేవనాయక పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

## తొండదేశ తిరుపతులు - 22

43. తిరు అట్టపుయకరం శ్రీ అలర్‌మేల్‌మంగై సమేత శ్రీ ఆదికేశవ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

44. తిరువిడందై శ్రీకోమలవల్లీ సమేత శ్రీలక్ష్మీ వరాహపెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

45. తిరు ఊరగం శ్రీ అముదవల్లీ నాయకి సమేత శ్రీ ఉలగళంద పెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

46. తిరువళ్లూరు శ్రీకనకవల్లీ సమేత శ్రీ వీరరాఘవ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

47. తిరుక్కచ్చి శ్రీపెరుందేవిత్తాయార్ సమేత శ్రీ వరదరాజ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

48. మహాబలిపురం శ్రీ నిలమంగైనాయకీ సమేత శ్రీస్థల శయన పెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

49. తిరుక్కడిగై శ్రీ అమృతవల్లీ సమేత శ్రీయోగనరసింహ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

50. తిరుకళ్వనూర్ శ్రీ అమృతవల్లీ సమేత శ్రీ యొగనరసింహ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

51. తిరుక్కారగం శ్రీపద్మామణీ సమేత శ్రీకరుణాకర పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

52. తిరుక్కార్‌వానం శ్రీ కమలవల్లీ సమేత శ్రీకార్వాణర్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

53. తిరుత్తణ్‌పా శ్రీమరకతవల్లీ సమేత శ్రీదీపప్రకాశ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.



54. తిరునిలాత్తింగళ్ తుండం శ్రీనేర్ ఒరువరిల్లావల్లీ సమేత శ్రీ నిలాత్తింగళ్ తుండత్తాన్ (చంద్రచూడ) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

55. తిరునిన్టవూర్ శ్రీ సూతావల్లీ సమేత శ్రీ భక్తవత్సల పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

56. తిరునీరగం శ్రీ నిలమంగైవల్లీ సమేత శ్రీ జగదీశ్వర పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

57. తిరునీర్మలై శ్రీ అణిమామలర్ మంగ సమేత శ్రీనీలమేఘ వర్ణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

58. తిరుపరమేచ్చుర విణణ్ణగరం శ్రీవైకుంఠవల్లీ సమేత శ్రీపరమపద నాథ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

59. తిరుపవళవర్ణం శ్రీపవలవల్లీ సమేత శ్రీపవళ (ప్రవాళ) వర్ణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

60. తిరుప్పాడగం శ్రీరుక్మిణీసత్యభామాసమేత శ్రీపాండవదూత పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

61. తిరుప్పుట్‌కుళి శ్రీమరకతవల్లీ సమేత శ్రీవిజయరాఘవ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

62. తిరువల్లిక్కేణి శ్రీరుక్మిణీసమేత శ్రీవేంకటకృష్ణ (పార్థసారథి) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

63. తిరువెఃకా శ్రీకోమలవల్లీ నాయకీ సమేత శ్రీయథోత్తకారి పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

64. తిరువేళుక్కై శ్రీవేళుక్కైవల్లీ సమేత శ్రీముకుంద నాయక పరబ్రహ్మపాదారవిందములకు జయము.

**ఉత్తరదేశ తిరుపతులు - 11**

65. శ్రీ దేవప్రయాగ శ్రీపుండరీకవల్లీ సమేత శ్రీనీలమేఘ పెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

66. శ్రీ సాలగ్రామం శ్రీదేవినాయకీ సమేత శ్రీమూర్తి పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

67. శ్రీఅహోబిలం శ్రీ చెంచులక్ష్మీ సేమత శ్రీ లక్ష్మీనృసింహ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

68. శ్రీద్వారకాపురి శ్రీకల్యాణ నాయకీ సమేత శ్రీకల్యాణ నారాయణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

69. శ్రీనైమిశారణ్యం శ్రీహరిలక్ష్మీసమేత శ్రీహరి (శ్రీదేవరాజు) పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

70. శ్రీ దోషిదళం శ్రీ పరిమళవల్లీ సమేత శ్రీపరమపురుష పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

71. శ్రీమధుర శ్రీసత్యభామాసమేత శ్రీగోవర్ధనేశ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

72. శ్రీబదరీనాథ్ శ్రీ అరవిందవల్లీ సమేత శ్రీబద్రీనారాయణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

73. శ్రీ అయోధ్యా శ్రీ సీతాసమేత చక్రవర్తికుమార పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

74. శ్రీ గోకులం శ్రీరుక్మిణీ సత్యభామా సమేత శ్రీనవమోహనకృష్ణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.



75. శ్రీ వేంకటం

అ) తిరుపతి శ్రీ పుండరీకవల్లీ సమేత శ్రీగోవిందరాజ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

ఆ) తిరుమల శ్రీఅలమేలుమంగా సమేత శ్రీశ్రీనివాస పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

**పర్వత ప్రాంత తిరుపతులు - 13**

76. తిరుక్కడిత్తానం శ్రీకల్పకవల్లీ సమేత శ్రీ అద్భుత నారాయణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

77. తిరుక్కాట్కరై శ్రీ పెరుంసెల్వనాయకీ సమేత శ్రీకాట్కరైయప్పన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

78. తిరుచ్చెంగున్నూర్ శ్రీచెంగల వల్లీ సమేత శ్రీ ఇమైయవరప్ప పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

79. తిరునావాయ్ శ్రీమలర్మంగై సమేత శ్రీనారాయణా పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

80. తిరుప్పులియూర్ శ్రీ పొఱ్కొడి (స్వర్ణలత) నాయకీ సమేత శ్రీ మాయప్పిరాన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

81. తిరుముళిక్కళమ్ శ్రీ మధురవేణి నాయకీ సమేత శ్రీ తిరుమళిక్కళత్తాన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

82. తిరువణ్ పరిసారం శ్రీకమలవల్లి సమేత శ్రీ తిరుక్కుఱళప్పన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

83. తిరువణ్వండూర్ శ్రీకమలవల్లినాయకీ సమేత శ్రీపాంబణై యప్పన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

84. తిరువల్లవాళ్ శ్రీవాత్సల్యదేవీ సమేత శ్రీవల్లభ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

85. తిరువనంతపురం శ్రీహరిలక్ష్మీసమేత శ్రీ అనంతపద్మనాభ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

86. తిరువాట్టాఱు శ్రీమరకతవల్లీ సమేత శ్రీ ఆదికేశవ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

87. తిరువాఱన్విళై (ఆరముళా) శ్రీ పద్మాసని నాయకీ సమేత శ్రీ తిరుకుఱళప్పన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

88. తిరువిత్తువక్కోడు శ్రీవిత్తువక్కోట్టువల్లీ సమేత శ్రీ ఉయ్యవందనాయక పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

**పాండ్యదేశ తిరుపతులు - 18**

89. తిరుక్కుఱుగూర్ (ఆళ్వార్ తిరునగరి) శ్రీ ఆదినాథవల్లీ సమేత శ్రీ ఆదినాథ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

90. తిరుక్కుళందై (పెరుంగుళం) శ్రీకుళన్దైవల్లీ సమేత శ్రీ మాయక్కూత్తన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

91. తిరుక్కుఱుంగుడి శ్రీకుఱుక్కుడివల్లీ సమేత శ్రీవైష్ణవనంబి పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

92. తిరుక్కూడల్ (దక్షిణ మధుర) శ్రీమధురవల్లీసమేత శ్రీ కూడళయగర్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము.

93. తిరుక్కోట్టియూర్ శ్రీ మహాలక్ష్మీసమేత శ్రీ సౌమ్యనారాయణ పరబ్రహ్మ పాదారవిందములకు జయము



94. తిరుక్కోళూర్ శ్రీ కోళూర్వల్లీ సమేత శ్రీవైతమానిధి పరబ్రహ్మ పాదారవిందములకు జయము

95. తిరుచ్చిరీవరమంగై (వానమామలైనాయనేరి) శ్రీసిరీవర మంగా సమేత శ్రీతోత్త్రాద్రినాథ పరబ్రహ్మ పాదార విందములకు జయము.

96. తిరుత్తణ్కాల్ శ్రీ అనంతనాయకీ సమేత తిరత్తణ్కాల్ స్థానక శ్రీనారాయణ పరబ్రహ్మ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

97. తిరుత్తొలై విల్లిమంగళమ్ శ్రీకరుత్తడం కన్నినాయకీ సమేత శ్రీ అరవిందలోచన పరబ్రహ్మ పాదారవిందములకు జయము

98. తిరుప్పుల్లాని శ్రీకల్యాణవల్లీ సమేత శ్రీకల్యాణ జగన్నాథ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

99. తినేస్పుళిచంగేడి శ్రీమలర్ మగళ్ నాయకీ పుళియంగుడి వల్లి సమేత శ్రీ భూపాలక పరబ్రహ్మ పాదారవిందములకు జయము

100. (దక్షిణ) తిరుప్పేరై శ్రీకుళైక్కాదువల్లీ సమేత శ్రీమకర నెడుంకుళైక్కాదన్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

101. తిరుమాలిరుంచోళై (అళగర్ కోవిల్) శ్రీ సుందరవల్లీ సమేత శ్రీ కళ్ళళగ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

102. తిరుమెయ్యం శ్రీ ఉయ్యవంద నాయకీ సమేత శ్రీ సత్యమూర్తి పరబ్రహ్మ పాదారవిందములకు జయము

103. తిరుమోగూర్ శ్రీమోగూర్ వల్లీ సమేత శ్రీకాలమేఘ పెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

104. తిరువరగుణమంగై శ్రీవరగుణ వల్లీ సమేత శ్రీవిజయాసన పెరుమాళ్ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

105. తిరువిల్లిపుత్తూర్ శ్రీ ఆండాళ్ సమేత శ్రీవటపత్రశాయి పరబ్రహ్మ పాదారవిందములకు జయము

106. తిరువైకుంఠం శ్రీవైకుంఠవల్లీ సమేత శ్రీవైకుంఠనాథ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

## భూలోకంలో దర్శించలేని దివ్యదేశాలు -2

107. క్షీరసముద్రం శ్రీ సముద్రతనయ నాయకీ సమేత శ్రీ క్షీరాబ్ధినాథ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

108. శ్రీ పరమపద శ్రీ మన్మహాలక్ష్మీ సమేత శ్రీ పరమపదనాథ పరబ్రహ్మ పాదారవిందములకు జయము

శ్రీ పెరియాళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ ఆండాళ్ దివ్య చరణాలకు జయము
శ్రీ కులశేఖరాళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ తిరుమళిశై ఆళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ తొండరడిప్పొడి ఆళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ తిరుమంగై ఆళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ నమ్మాళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ మధురకవి ఆళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ పొయ్గై ఆళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ భూదత్తాళ్వారు దివ్య చరణాలకు జయము
శ్రీ పేయాళ్వారు దివ్య చరణాలకు జయము.



## దివ్యదేశాల పట్టిక

| వరుస సంఖ్య | దివ్యదేశం | విష్ణుమూర్తినామం | భంగిమ(స్థితి) అభిముఖమైన దిక్కు | దేవేరినామం | విమానం | తీర్థం | మంగళాశాసనం చేసిన ఆళ్వార్లు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీరంగం | శ్రీరంగనాథుడు | భుజంగశయనం దక్షిణాభిముఖం | శ్రీరంగనాయకి | ప్రణవాకృతి విమానం | చంద్రపుష్కరిణి | మధురకవి ఆళ్వార్ తప్ప తక్కిన పదకొండుమంది ఆళ్వార్లు |
| 2. | తిరుఅరిమేయ విణ్ణగరం (తిరునాంగూర్) (సభపురం) | కుడమాడుకూత్తర్ | ఆసనాకృతి (కూర్చున్న స్థితి) తూర్పుముఖం (పూర్వాభిముఖం) | అమృతవల్లి | ఉచ్చశృంగ విమానం | కోటితీర్థం అమృత తీర్థం | తిరుమంగై ఆళ్వారు (పరకాలుడు) |
| 3. | తిరు అంబిల్ (బ్రహ్మపురి) | వడివళగియనంబి (సుందరరాజ పెరుమాళ్) | స్థానకమూర్తి (నిల్చున్న భంగిమ) తూర్పుముఖం | సుందరవల్లి తాయారు | తారకవిమానం | మండూక పుష్కరిణి | తిరుమళిసై ఆళ్వారు (భక్తిసారుడు) |
| 4. | తిరుఆదనూర్ (నరసింహపురి) | ఆండు అళక్కుమ్ అయ్యన్ | భుజంగశయనం తూర్పుముఖం | శ్రీరంగనాయకి | ప్రణవ విమానం | సూర్యపుష్కరిణి తామర తటాకు | తిరుమంగై ఆళ్వారు |
| 5. | తిరు ఇందళూర్ (పంచరంగం) (సుందరనగరం) | పరిమళ రంగనాథుడు | ఆదిశేషుడు తూర్పుముఖం | పరిమళ రంగనాయకి | వేదచక్రవిమానం | ఇందుపుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 6. | తిరుక్కండియూర్ (పంచకమలక్షేత్రం) | హరశాపవిమోచన పెరుమాళ్ | స్థానకమూర్తి తూర్పుముఖం | కమలవల్లి | కమలాకృతి విమానం | కపాలమోక్ష పుష్కరిణి, కపాలతీర్థం | తిరుమంగై ఆళ్వారు |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 7. | తిరుక్కణ్ణంగుడి (కృష్ణకుటి) | శ్రీశ్యామలమేని పెరుమాళ్ లోకనాథుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | లోకనాయకి నాచ్చియార్ | ఉత్పల విమానం | శ్రవణ పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 8. | తిరుక్కణ్ణపురం (కృష్ణారణ్యం) (శౌరిపురం) | శౌరిరాజ నీలమేఘ పెరుమాళ్ | స్థానకమూర్తి తూర్పుముఖం | శ్రీకణ్ణపురి నాయకి | ఉత్పలావరక్త విమానం | నిత్య పుష్కరిణి | పెరియాళ్వారు (విష్ణుచిత్తుడు) తిరుమంగై ఆళ్వారు నమ్మాళ్వారు (పరాంకుశుడు) కులశేఖర ఆళ్వారు ఆండాళ్ (గోదాదేవి) |
| 9. | తిరుక్కణ్ణమంగై (కృష్ణారణ్యం) కృష్ణమంగళపురం | భక్తవత్సలుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | అభిషేక వల్లి | ఉత్పల విమానం | దర్శన పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 10. | తిరుక్కరంబనూర్ (ఉత్తమర్ కోయిల్) | పురుషోత్తముడు | భుజంగశయనం తూర్పుముఖం | పూర్వాదేవి పూర్ణవల్లి | ఉద్యోగ విమానం | కదంబతీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 11. | తిరుక్కవిత్తలం (కృష్ణారణ్యం) కపిస్థలం | గజేంద్రనాథుడు (గజేంద్ర వరదస్వామి) | భుజంగశయనం తూర్పుముఖం | రమామణి వల్లి | గగనాకృతి విమానం | గజేంద్ర పుష్కరిణి | తిరుమళిసై ఆళ్వారు |
| 12. | తిరుక్కావళంబాడి (తిరునాంగూర్) తాలవనం | రుక్మిణీ సత్యభామా సమేత గోపాలకృష్ణుడు (రాజగోపాలుడు) | స్థానకమూర్తి తూర్పుముఖం | మడవరల్‌మంగై (రుక్మిణీ సత్యభామలతో) | స్వయంభూ విమానం | తడమలర్ పొయ్‌గై | తిరుమంగై ఆళ్వారు |
| 13. | తిరుక్కాళిచ్చీరామ విణ్ణగరం త్రివిక్రమపురం | త్రివిక్రముడు | స్థానకమూర్తి తూర్పుముఖం | లోకనాయకి | పుష్కలావర్తక విమానం | శంఖ పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 14. | తిరుక్కుడందై (పంచరంగం) (కుంభకోణం) | శార్ఙ్గపాణి | ఉద్యోగశయనం తూర్పుముఖం | కోమలవల్లి | వైదిక విమానం | హేమ పుష్కరిణి | పెరియాళ్వారు,ఆండాళ్ తిరుమంగై ఆళ్వారు, తిరుమళిసై ఆళ్వారు భూదత్తాళ్వారు (భూతయోగి) పేయాళ్వారు (మహదాహ్వయ) నమ్మాళ్వారు |
| 15. | తిరుక్కూడలూర్ ఆడుతుఱై (సంగమపురం) | వైయమ్‌కాత్త పెరుమాళ్ (జగద్రక్షకుడు) | స్థానకమూర్తి తూర్పుముఖం | పద్మాసని పుష్పవల్లి | శుద్ధసత్త్వ విమానం | కావేరినది చక్రతీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 16. | తిరు ఉఱైయూర్ (తిరుక్కోళి) | అళగియమణవాళ ప్పెరుమాళ్ (సుందర వరుడు) | స్థానకమూర్తి తూర్పుముఖం | కమలవల్లి నాచ్చియార్ వాసలక్ష్మి | కల్యాణ విమానం | కల్యాణ తీర్థం | తిరుమంగై ఆళ్వారు కులశేఖర ఆళ్వారు |
| 17. | తిరుచ్చిత్తిరక్కూడమ్ (చిదంబరం) | గోవిందరాజులు | యోగశయనం తూర్పుముఖం | పుండరీకవల్లి | సాత్త్విక విమానం | పుండరీక పుష్కరిణి | కులశేఖర ఆళ్వారు తిరుమంగై ఆళ్వారు |
| 18. | తిరుచ్చిఱు పులియూర్ (వ్యాఘ్రపురి) | అరుళ్‌మాకడల్ (కరుణాసముద్రుడు) (జలశయన్‌పెరుమాళ్) | భుజంగశయనం దక్షిణముఖం | శ్రీమహాలక్ష్మి | నందవర్ధన విమానం | మానస పుష్కరిణి (అనంతసరస్సు) | తిరుమంగై ఆళ్వారు |
| 19. | తిరుచ్చెంబొన్ సెయ్‌కోయిల్ (తిరునాంగూర్) స్వర్ణమందిరం | శ్రీపేరరుళాళన్ శ్రీస్వర్ణరంగనాథుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | అల్లిమామలర్ మహాపద్మం | కనక విమానం | హేమ పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 20. | తిరుచ్చేఱై (సారక్షేత్రం) | సారనాథుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | సారనాయకి సారనాచ్చియార్ | సార విమానం | సార పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 21. | తిరుత్తంజై మామణిక్కోయిల్ (పరాశరక్షేత్రం) | నీలమేఘ పెరుమాళ్ | ఆసనమూర్తి తూర్పుముఖం | చెంగమల వల్లి | సౌందర్య విమానం | అమృత తీర్థం | తిరుమంగై ఆళ్వారు, భూదత్తాళ్వారు, నమ్మాళ్వారు |
| 22. | తిరుత్తణ్‌తలైచ్చంగ నాణ్‌మదియం (తలైచ్చంగాడు) (శంఖపురం) | నాన్‌మదియ పెరుమాళ్ | స్థానకమూర్తి తూర్పుముఖం | తలైచ్చంగ నాచ్చియార్ | చంద్ర విమానం | చంద్ర పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు, |
| 23. | తిరుత్తెత్రియంబలం (తిరునాంగూర్) | చెంగణ్‌మాల్ పెరుమాళ్ | భుజంగశయనం తూర్పుముఖం | చెంగమలవల్లి | దేవవిమానం | సూర్యపుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 24. | తిరుత్తేవనార్ తొగై (తిరునాంగూర్) మాధవపురి | దేవనాయకుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | కడల్‌మగళ్ నాచ్చియార్ (సాగరపుత్రి) | శోభన విమానం | శోభనపుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 25. | తిరునందిపుర విణ్ణగరం నాదన్ కోయిల్ | జగన్నాథపెరుమాళ్ నాగనాథుడు విణ్ణగర పెరుమాళ్ | ఆసనమూర్తి పడమటిముఖం | చెంబగవల్లి తాయారు | మందార విమానం | నందిపుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 26. | తిరునత్తెయూర్ (నాచ్చియార్‌కోయిల్) (సుగంధ గిరి) | శ్రీనివాసుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | మంజుళవల్లి నంబిక్కైనాచ్చియార్ | శ్రీనివాసవిమానం హేమవిమానం | మణిముక్త సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, సాంబ తీర్థాలు | తిరుమంగై ఆళ్వారు |
| 27. | తిరునాగై (నాగపట్టణం) | నీలమేఘుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | సౌందర్యవల్లి గజవల్లి | సౌందర్యవిమానం | సార పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 28. | తిరుప్పార్థన్ పల్లి (తిరునాంగూర్) పార్థస్థలం | తామరైయాళ్‌కేళ్వన్ (శ్రీకమలనయనస్వామి) | స్థానకమూర్తి పశ్చిమముఖం | తామరైనాయకి (పద్మనాయకి) | నారాయణ విమానం | శంకర సరస్సు | తిరుమంగై ఆళ్వారు |
| 29. | తిరుప్పుళ్ళమ్ బూదంగుడి భూతపురి | వల్‌విల్‌రామన్ (ధనుర్ధారిరాముడు) | భుజంగశయనం తూర్పుముఖం | భూమిపిరాట్టి (భూదేవి), పొత్రామ రైయాళ్ (స్వర్ణ కమలాంబిక) | శోభనవిమానం | - | తిరుమంగై ఆళ్వారు |
| 30. | తిరుప్పేర్ నగర్ (పంచరంగం) (ప్రేమపురం) | అప్పక్కుడత్తాన్ పూపప్రియ రంగనాథుడు | భుజంగశయనం పశ్చిమముఖం | ఇందిరాదేవి కమలవల్లి | ఇంద్రవిమానం | ఇంద్రతీర్థం | తిరుమళిసై ఆళ్వారు పెరియాళ్వారు తిరుమంగై ఆళ్వారు |
| 31. | తిరుమణిక్కూడం (తిరునాంగూర్) (శ్రీమణికూటం) | వరదరాజ పెరుమాళ్ | స్థానకమూర్తి తూర్పుముఖం | తిరుమామగళ్ నాచ్చియార్ (శ్రీమహాలక్ష్మి) | కనకవిమానం | చంద్రతీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 32. | తిరుమణమాడ క్కోయిల్ (తిరునాంగూర్) (నాగపురి) | శ్రీధర నారాయణులు | ఆసనమూర్తి తూర్పుముఖం | పుండరీకవల్లి | ప్రణవవిమానం | ఇంద్రతీర్థం | తిరుమంగై ఆళ్వారు |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 33. | తిరువణ్<br>పురుడోత్తమం<br>(తిరునాంగూర్)<br>శ్రీపురుషోత్తం | పురుషోత్తముడు | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | పురుషోత్తమనాయకి | సంజీవి<br>విక్రమవిమానం | క్షీరసముద్రం | తిరుమంగై ఆళ్వారు |
| 34. | తిరువళుందూర్<br>(కృష్ణారణ్యం) | దేవాధిరాజు | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | చెంగమలవల్లి<br>తాయారు | గరుడ<br>విమానం | దర్శనతీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 35. | తిరువాలి –<br>తిరునగరి<br>లక్ష్మీనరసింహపురి<br>శ్రీపురి | లక్ష్మీనరసింహుడు<br>వేదరాజు<br>వయలాళి<br>మణవాళన్ | ఆసనమూర్తి<br>పశ్చిమముఖం | అమృతకడవల్లి<br>పూర్ణవల్లి | అష్టాక్షర<br>విమానం | లాక్షణ పుష్కరిణి | కులశేఖర ఆళ్వారు<br>తిరుమంగై ఆళ్వారు |
| 36. | తిరువిణ్ణగర్<br>(ఒప్పిలియప్పన్<br>కోయిల్)<br>(తులసివనం) | ఒప్పిలియప్పన్ | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | భూదేవి<br>(వసుంధర) | విష్ణువిమానం | అహోరాత్ర<br>పుష్కరిణి<br>మరికొన్ని<br>తీర్థాలు | తిరుమంగై ఆళ్వారు<br>పేయాళ్వారు<br>నమ్మాళ్వారు |
| 37. | తిరువెళ్ళంగుళం<br>(అన్నన్ కోయిల్)<br>(తిరునాంగూర్)<br>(శ్వేతహ్రదం) | శ్రీనివాసుడు<br>శ్రీకృష్ణనారాయణ | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | అలమేలుమంగ<br>పూవార్ తిరుమగళ్<br>నాచ్చియార్ | తత్త్వద్యోతక<br>విమానం | శ్వేత<br>పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 38. | తిరువెళ్ళతై<br>(శ్వేతగిరి) | పుండరీకాక్షుడు | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | చంపకవల్లి | విమలాకృతి<br>విమానం | ప్రాకారంలోపల<br>ఏడుతీర్థాలు | పెరియాళ్వారు<br>తిరుమంగై ఆళ్వారు |



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 39. | తిరువెళ్ళియాకుడి<br>(భార్గవపురం) | కోలవిల్లిరామన్<br>(కోదండరాముడు) | భుజంగశయనం<br>తూర్పుముఖం | మరకతవల్లి | పుష్కలావర్త<br>విమానం | శుక్ర, బ్రహ్మ,<br>పరశురామ,<br>ఇంద్రతీర్థాలు | తిరుమంగై ఆళ్వారు |
| 40. | తిరువైగుందవిణ్ణగరం<br>(తిరునాంగూర్)<br>(శ్రీవైకుంఠ<br>ఆకాశనగరం) | వైకుంఠనాథుడు | ఆసనమూర్తి<br>తూర్పుముఖం | వైకుంఠవల్లి | అనంత సత్య<br>వర్ధక విమానం | లక్ష్మీ<br>పుష్కరిణి<br>విరజాతీర్థం | తిరుమంగై ఆళ్వారు |

**2. మధ్యదేశంలోని దివ్యదేశాలు -2**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 41. | తిరుక్కోవలూర్<br>(శ్రీగోపాలపురం) | త్రివిక్రముడు | ఒకపాదం లేపి<br>నిలుచున్న భంగిమ<br>తూర్పుముఖం | పూంగోవై<br>నాచ్చియార్ | శ్రీకర<br>విమానం | చక్రతీర్థం<br>పెణ్ణైనది | తిరుమంగై ఆళ్వారు<br>పొయ్గై ఆళ్వారు (సరోయోగి)<br>భూదత్తు ఆళ్వారు |
| 42. | తిరువగిందిపురం<br>(శ్రీవహీంద్రపురం) | శ్రీదేవనాయకుడు | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | హేమాంబుజ వల్లి | చంద్ర,<br>విమానం | గరుడ,శేష<br>తీర్థాలు | తిరుమంగై ఆళ్వారు |

**3. తొండనాడు దివ్యదేశాలు - 22**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 43. | తిరు అట్టపుయక్కరం<br>కాంచీపురం<br>(అష్టభుజం) | ఆదికేశవ<br>పెరుమాళ్ | స్థానకమూర్తి<br>పశ్చిమముఖం | అలమేలుమంగ | గగనాకృతి,<br>చక్రాకృతి<br>విమానాలు | గజేంద్ర<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు<br>పెయాళ్వారు |
| 44. | తిరువిడందై<br>(వరాహపురి) | గజేంద్రవరదుడు<br>లక్ష్మీవరాహ<br>పెరుమాళ్ | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | కోమలవల్లి<br>నాచ్చియార్ | కల్యాణ<br>విమానం | వరాహ<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 45. | తిరు ఊరగం<br>(కాంచీపురం) | త్రివిక్రముడు | స్థానకమూర్తి<br>పశ్చిమముఖం | అమృతవల్లి<br>నాచ్చియార్ | సార(శ్రీకర<br>విమానం | శేష<br>తీర్థం | తిరుమళిసై ఆళ్వారు<br>తిరుమంగై ఆళ్వారు |
| 46. | తిరుఎవ్వుళూర్<br>(తిరువళ్ళూరు) | వీరరాఘవస్వామి | భుజంగశయనం<br>తూర్పుముఖం | కనకవల్లి<br>తాయార్ | విజయకోటి<br>విమానం | హృత్తాపనాశిని<br>పుష్కరిణి | తిరుమళిసై ఆళ్వారు<br>తిరుమంగై ఆళ్వారు |
| 47. | తిరుక్కచ్చి<br>కాంచీపురం<br>(అత్తియూర్) | వరదరాజపెరుమాళ్ | స్థానకమూర్తి<br>పశ్చిమముఖం | పెరుందేవి<br>తాయారు | పుణ్యకోటి<br>విమానం | అనంతసరస్సు<br>మరికొన్ని<br>తీర్థాలు | తిరుమంగై ఆళ్వారు<br>భూదత్తాళ్వారు<br>పేయాళ్వారు |
| 48. | తిరుక్కడల్మల్లై<br>(మహాబలిపురం) | స్థలశయన<br>పెరుమాళ్ | శయనభంగిమ<br>తూర్పుముఖం | నిలమంగైతాయారు<br>(భూదేవి) | గగనాకృతి<br>విమానం | పుండరీక<br>పుష్కరిణి,<br>సముద్రం | తిరుమంగై ఆళ్వారు<br>భూదత్తాళ్వారు |
| 49. | తిరుక్కడిగై<br>(చోళసింహ<br>(లింగ)పురి | యోగనరసింహుడు | ఆసనమూర్తి<br>తూర్పుముఖం | అమృతవల్లి<br>తాయారు | సింహకోష్ట<br>విమానం | అమృతతీర్థం | తిరుమంగై ఆళ్వారు<br>పేయాళ్వారు |
| 50. | తిరుక్కళ్వనూర్<br>(కాంచీపురం) | ఆదివరాహ<br>పెరుమాళ్ | స్థానకమూర్తి<br>పశ్చిమముఖం | అంజిలవల్లి<br>తాయారు | విమాన<br>విమానం | నిత్య<br>పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు |
| 51. | తిరుక్కారగం<br>కాంచీపురం | కరుణాకర<br>పెరుమాళ్ | ఆసనమూర్తి<br>ఉత్తరముఖం | పద్మామణి<br>నాచ్చియార్ | వామన<br>విమానం | అగ్రాయ<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 52. | తిరుక్కారర్వానం<br>కాంచీపురం | కళ్వర్<br>(చోరనాథుడు) | స్థానకమూర్తి<br>ఉత్తరముఖం | కమలవల్లి | పుష్కల<br>విమానం | గౌరీతటాకం | తిరుమంగై ఆళ్వారు |
| 53. | తిరుత్తణ్ కా<br>(కాంచీపురం) | దీపప్రకాశుడు | స్థానకమూర్తి<br>పశ్చిమముఖం | మరకతవల్లి | శ్రీకర<br>విమానం | సరస్వతి<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 54. | తిరునిలాత్తింగళ్<br>తుండ ప్పెరుమాళ్<br>కాంచీపురం<br>(చంద్ర చూడ) | నిలాత్తింగళ్<br>తుండత్తాన్ | స్థానకమూర్తి<br>పశ్చిమముఖం | నిలాత్తింగళ్<br>తుండతాయార్ | సూర్య<br>విమానం | చంద్ర<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 55. | తిరునిన్త్రవూర్ | భక్తవత్సలుడు | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | సూదరవల్లి<br>తాయారు<br>(జగజ్జనని) | శ్రీనివాస<br>విమానం | వరుణ<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 56. | తిరునీరగం<br>కాంచీపురం | జగదీశ<br>పెరుమాళ్ | స్థానకమూర్తి<br>దక్షిణముఖం | నిలమంగైవల్లి<br>తాయారు<br>(భూదేవి) | జగదీశ్వర<br>విమానం | అక్రూర<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 57. | తిరునీర్మలై | జలవర్ణుడు<br>నీలమేఘవర్ణుడు | స్థానకమూర్తి<br>తూర్పుముఖం | అణిమామలర్<br>మంగతాయారు | లోయగిరి<br>విమానం | మణికర్ణికా<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు<br>భూదత్తాళ్వారు |
| 58. | తిరుపరమేచ్చుర<br>విణ్ణగరం<br>కాంచీపురం | వైకుంఠనాథుడు | ఆసనమూర్తి<br>పశ్చిమముఖం | వైకుంఠవల్లి | ముకుద<br>విమానం | సహస్ర<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 59. | తిరుప్పవళవణ్ణం<br>కాంచీపురం | ప్రవళవర్ణుడు | స్థానకమూర్తి<br>పశ్చిమముఖం | ప్రవళవల్లి<br>తాయారు | ప్రవాళ<br>విమానం | చక్ర<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 60. | తిరుప్పాడగం<br>కాంచీపురం | పాండవదూత | ఆసనమూర్తి<br>తూర్పుముఖం | రుక్మిణీదేవి | భద్ర<br>విమానం | మత్స్య<br>తీర్థం | తిరుమంగై ఆళ్వారు<br>భూదత్తాళ్వారు<br>తిరుమళిసై ఆళ్వారు<br>పేయాళ్వారు |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 61. | తిరుప్పుట్కుళి (శ్రీగృధ్ర సరోవర తీరం) | విజయరాఘవ పెరుమాళ్ | ఆసనమూర్తి తూర్పుముఖం | మరకతవల్లి | విజయకోటి విమానం | జటాయు తీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 62. | తిరువల్లిక్కేణి (కైరవిణీతటం) | వేంకటకృష్ణుడు (పార్థసారథి) | స్థానకమూర్తి తూర్పుముఖం | వేదవల్లితాయారు | ఆనంద విమానం | కైరవిణి సరస్సు | తిరుమంగై ఆళ్వారు తిరుమళిసై ఆళ్వారు పేయాళ్వారు. |
| 63. | తిరువెంగా (తిరువెక్కా) కాంచీపురం | యథోక్తకారి, సత్యవాక్పాలకుడు | భుజంగశయనం పశ్చిమముఖం | కోమలవల్లి | వేదసార విమానం | పొయ్గై పుష్కరిణి | తిరుమళిసై ఆళ్వారు తిరుమంగై ఆళ్వారు పొయ్గై ఆళ్వారు పేయాళ్వారు, నమ్మాళ్వారు |
| 64. | తిరువేళుక్కై కాంచీపురం | అళగియసింగర్ (సుందర (యోగ) నరసింహుడు | స్థానకమూర్తి పశ్చిమ ముఖం | వేళుక్కైవల్లి | మంగళ విమానం | మంగళతీర్థం | పెరియాళ్వారు |

## 4. ఉత్తరభారత దివ్యదేశాలు - 11

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 65. | శ్రీదేవప్రయాగ | నీలమేఘస్వామి పురుషోత్తముడు | స్థానకమూర్తి తూర్పుముఖం | పుండరీకవల్లి | మంగళ విమానం | మంగళ తీర్థం | పెరియాళ్వారు |
| 66. | శ్రీసాలగ్రామం | శ్రీమూర్తి ముక్తినారాయణ | స్థానకమూర్తి తూర్పుముఖం | శ్రీదేవి | కనక విమానం | చక్ర తీర్థం | పెరియాళ్వారు తిరుమంగై ఆళ్వారు |
| 67. | శ్రీఅహోబిలం | శ్రీలక్ష్మీనరసింహుడు ప్రహ్లాదవరదుడు | ఆసనమూర్తి తూర్పుముఖం | చెంచులక్ష్మి అమృతవల్లి | గుహ విమానం | ఇంద్రతీర్థం నరసింహతీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 68. | శ్రీద్వారక | కల్యాణనారాయణుడు | స్థానకమూరి తూర్పుముఖం | కల్యాణ నాచ్చియార్ | హేమకూట విమానం | గోమతినది సముద్ర సంగమం | తిరుమళిసై ఆళ్వారు తిరుమంగై ఆళ్వారు పెరియాళ్వారు, గోదాదేవి నమ్మాళ్వారు |
| 69. | శ్రీనైమిశారణ్యం | దేవరాజు శ్రీహరి | స్థానకమూర్తి తూర్పుముఖం | శ్రీహరిలక్ష్మి పుండరీకవల్లి | శ్రీహరి విమానం | గోముఖినది | తిరుమంగై ఆళ్వారు |
| 70. | శ్రీజోషిమఠం | పరమ పురుషుడు | భుజంగశయనం తూర్పుముఖం | పరిమళవల్లి | గోవర్ధన విమానం | ఇంద్రతీర్థం గోవర్ధనతీర్థం | తిరుమంగై ఆళ్వారు. |
| 71. | శ్రీమథుర | బాలకృష్ణుడు గోవర్ధనస్వామి | స్థానకమూర్తి తూర్పుముఖం | సత్యభామ | గోవర్ధన విమానం | ఇంద్రతీర్థం | పెరియాళ్వారు, నమ్మాళ్వారు తిరుమంగై ఆళ్వారు తొండరడిప్పొడి ఆళ్వారు (విప్రనారాయణుడు) |
| 72. | శ్రీబదరీనాథ్ | బదరీనారాయణుడు | ఆసనమూర్తి తూర్పుముఖం | అరవిందవల్లి | తప్తకార్శ్య విమానం | తప్తకుండం | పెరియాళ్వారు తిరుమంగై ఆళ్వారు |
| 73. | శ్రీఅయోధ్య | శ్రీరాముడు చక్రవర్తి తనయుడు | ఆసనమూర్తి ఉత్తరముఖం | శ్రీ సీతాదేవి | పుష్కలవిమానం | పరమపదసత్య పుష్కరిణి సరయూనది | పెరియాళ్వారు, నమ్మాళ్వారు కులశేఖరాళ్వారు, తొండరడిప్పొడి ఆళ్వారు, తిరుమంగై ఆళ్వారు |
| 74. | గోకులం | నవమోహనకృష్ణుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | రుక్మిణీదేవి సత్యభామాదేవి | హేమకూట విమానం | యమునానది | పెరియాళ్వారు తిరుమంగై ఆళ్వారు |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 75. | **శ్రీవేంకటం** | | | | | | |
| | అ. తిరుమల | శ్రీవేంకటనాథుడు శ్రీనివాసుడు, బాలాజి | స్థానకమూర్తి తూర్పుముఖం | అలమేలుమంగ | ఆనందనిలయ విమానం | శేషాచలస్వామి పుష్కరిణి | పెరియాళ్వారు, ఆండాళ్, కులశేఖరాళ్వారు, తిరుమళిసై ఆళ్వారు |
| | ఆ. తిరుపతి | గోవిందరాజస్వామి | భుజంగశయనం తూర్పుముఖం | పుండరీకవల్లి | | | తిరుప్పాణాళ్వారు (మునివాహనుడు) తిరుమంగై ఆళ్వారు పొయ్‌గైఆళ్వారు భూదత్తాళ్వారు పేయాళ్వారు, నమ్మాళ్వారు. |

**5. పర్వత ప్రాంత (దేశ) దివ్యదేశాలు - 13**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 76. | తిరుక్కడిత్తానం (సహదేవక్షేత్రం) | శ్రీఅద్భుత నారాయణుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | కల్పవల్లి | పుణ్యకోటి విమానం | భూమితీర్థం | నమ్మాళ్వారు |
| 77. | తిరుక్కాట్కరై (మరుత్తటం) | కాట్కరైయప్పన్ | స్థానకమూర్తి దక్షిణముఖం | పెరుంసెల్వ నాయకి | పుష్కల విమానం | కపిలతీర్థం | నమ్మాళ్వారు |
| 78. | తిరుచ్చెంగుంద్రూర్ (తిరుచ్చెంగనూర్) (సౌరభపురం) | ఇమైయవరప్పన్ శ్రీబాలకృష్ణుడు | స్థానకమూర్తి పశ్చిమముఖం | చెంగమలవల్లి తాయారు | జగజ్జ్యోతి విమానం | సంగతీర్థం | నమ్మాళ్వారు |
| 79. | తిరునావాయ్ (సౌరభపురం) | శ్రీనారాయణుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | మలర్‌మంగై నాచ్చియార్ | వేదవిమానం | చెంగమల సరస్సు | తిరుమంగై ఆళ్వారు నమ్మాళ్వారు |
| 80. | తిరుప్పులియూర్ (శార్దూల నగర్) | మాయప్పిరాన్ | స్థానకమూర్తి తూర్పుముఖం | పొఱ్కొడి నాచ్చియార్ (స్వర్ణలత తాయారు) | పురుషోత్తమ విమానం | ప్రజ్ఞాన సరస్సు | నమ్మాళ్వారు తిరుమంగై ఆళ్వారు |
| 81. | తిరుముళిక్కళం (శ్రీమూలధామం) | శ్రీతిరుముళిక్కళత్తాన్ | స్థానకమూర్తి తూర్పుముఖం | మధురవేణి నాచ్చియార్ | సౌందర్య విమానం | - | తిరుమంగై ఆళ్వారు నమ్మాళ్వారు |
| 82. | తిరువణ్ పరిసారం (తిరుపతి సారం) (రమ్యస్థలం) | తిరుక్కుఱళప్పన్ వేంకటాచలపతి | ఆసనమూర్తి తూర్పుముఖం | కమలవల్లి నాచ్చియార్ | ఇంద్రకల్యాణ విమానం | లక్ష్మీతీర్థం | నమ్మాళ్వారు |
| 83. | తిరువణ్ వండూర్ | పొంబణైయప్పన్ | స్థానకమూర్తి పశ్చిమముఖం | కమలవల్లి నాచ్చియార్ | వేదాచల విమానం | పంపాతీర్థం | నమ్మాళ్వారు |
| 84. | తిరువల్లవాళ్ (శ్రీవల్లభక్షేత్రం) | కోలప్పిరాన్ | స్థానకమూర్తి తూర్పుముఖం | వాత్సల్యాదేవి | చదరంగకోల విమానం | ఘంటాకర్ణ తీర్థం | తిరుమంగై ఆళ్వారు నమ్మాళ్వారు |
| 85. | తిరువనంతపురం | అనంతపద్మనాభుడు | భుజంగశయనం తూర్పుముఖం | శ్రీహరిలక్ష్మి | హేమకూట విమానం | మత్స్యతీర్థం | నమ్మాళ్వారు |
| 86. | తిరువాట్టాఱు (పరశురామక్షేత్రం) | ఆదికేశవపెరుమాళ్ | భుజంగశయనం పశ్చిమముఖం | మరకతవల్లి తాయారు | అష్టాంగ విమానం | రామతీర్థం | నమ్మాళ్వారు |
| 87. | తిరువాఱన్ విళై (సమృద్ధిస్థలం) | తిరుక్కుఱళప్పన్ | స్థానకమూర్తి తూర్పుముఖం | పద్మాసని నాచ్చియార్ | వామన విమానం | వేదవ్యాస సరస్సు | నమ్మాళ్వారు |
| 88. | తిరువిత్తువక్కోడు (విద్వత్పూర్) | ఉయ్యవంద పెరుమాళ్ | స్థానకమూర్తి దక్షిణముఖం | విత్తువక్కోట్టువల్లి | తత్త్వకాంచన విమానం | చక్రతీర్థం | కులశేఖర ఆళ్వారు |

## 6. పాండ్యదేశమందలి దివ్యదేశాలు - 18

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 89. | తిరుక్కురుగూర్ (ఆళ్వార్ తిరునగరి) (కురుకా నగరం) | ఆదినాథుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | ఆదినాథవల్లి | గోవిందవిమానం | బ్రహ్మతీర్థం | నమ్మాళ్వారు |
| 90. | తిరుక్కుళందై (పెరుంగుళం) | చోరనాథ పెరుమాళ్ | స్థానకమూర్తి తూర్పుముఖం | అలమేలుమంగ | ఆనందనిలయ విమానం | పెరుంగుళం | నమ్మాళ్వారు |
| 91. | తిరుక్కుఱుంగుడి (కురంగనగర్) | తిరుప్పాఱ్కడల్ నంబి (క్షీరసముద్ర నంబి) | స్థానకమూర్తి తూర్పుముఖం | కుఱుంగుడివల్లి | పంచకేతక విమానం | తిరుప్పాఱ్కడల్ (క్షీరసముద్రం) | తిరుమళిసై ఆళ్వారు పెరియాళ్వారు నమ్మాళ్వారు తిరుమంగై ఆళ్వారు |
| 92. | తిరుక్కూడలూర్ (తెన్‌మధురై) | కూడలళగర్ | ఆసనమూర్తి తూర్పుముఖం | మధురవల్లి నాచ్చియార్ | అష్టాంగ విమానం | హేమ పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు తిరుమళిసై ఆళ్వారు |
| 93. | తిరుక్కోట్టియూర్ (గోష్ఠీపురం) | ఉరగమెల్లణైయాన్ శేషశయనుడు | భుజంగశయనం తూర్పుముఖం | తిరుమామగళ్ నాచ్చియార్ (శ్రీమహాలక్ష్మి) | అష్టాంగ దివ్య విమానం | దేవ పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు బూదత్తు ఆళ్వారు పెరియాళ్వారు, పేయాళ్వారు, తిరుమళిసై ఆళ్వారు |
| 94. | తిరుక్కోళూర్ (మహానిధిపూర్) | వైత్తమానిధి పెరుమాళ్ | భుజంగశయనం తూర్పుముఖం | కుముదవల్లి | శ్రీకర విమానం | కుబేరతీర్థం | నమ్మాళ్వారు |
| 95. | తిరుచ్చిరీవరమంగై | శ్రీవనమామలై తోత్తాద్రినాథన్ | ఆసనమూర్తి తూర్పుముఖం | చిరీవరమంగై నాచ్చియార్ | నందవర్ధన పెరుమాళ్ | ఇంద్రతీర్థం | నమ్మాళ్వారు |
| 96. | తిరుత్తణ్‌కాల్ | నిన్ఱనారాయణ పెరుమాళ్ (స్థానక నారాయణుడు) | స్థానకమూర్తి తూర్పుముఖం | చెంగమలతాయారు | దేవచంద్ర విమానం | పాపవినాశ తీర్థం | తిరుమంగై ఆళ్వారు బూదత్తాళ్వారు |
| 97. | తిరుత్తొలైవిల్లి (ధ్వనిమంగళం) మంగళమ్ | శ్రీనివాసుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | కరుత్తడంగన్ని తాయారు | కుముద విమానం | వరుణతీర్థం | నమ్మాళ్వారు |
| 98. | తిరుప్పుల్లాణి (దర్భశయనం) | ఆదిజగన్నాథుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | శ్రీపద్మాసనితాయారు కల్యాణవల్లి | కల్యాణ విమానం | చక్రతీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 99. | తిరుప్పుళింగుడి (చించాకుటి, తేజఃపురం) | భూమిపాలకుడు | శయనభంగిమ తూర్పుముఖం | మలర్‌మగళ్ నాచ్చియార్ | దేవసార విమానం | వరుణతీర్థం | నమ్మాళ్వారు |
| 100. | తిరుప్పేరై (తెన్ తిరుప్పేరై నామపురం) | నిగరిల్ ముగిల్ వణ్ణన్ | ఆసనమూర్తి తూర్పుముఖం | శ్రీకుళైక్కాదువల్లి | భద్రవిమానం | శుక్రపుష్కరిణి | నమ్మాళ్వారు |
| 101. | తిరుమాలిరుంచోలై (అళగర్ కోయిల్) (వృషభాద్రి) | కళ్ళళగర్ | స్థానకమూర్తి తూర్పుముఖం | సుందరవల్లి | సోమసుందర విమానం | గరుడతీర్థం చిలంబాఱు తీర్థం | పెరియాళ్వారు, ఆండాళ్, పేయాళ్వారు, నమ్మాళ్వారు, తిరుమంగై ఆళ్వారు, బూదత్తాళ్వారు |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 102. | తిరుమెయ్యమ్ (సత్యగిరి) | సత్యగిరినాథుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | ఉయ్యవంద నాచ్చియార్ | సత్యగిరి విమానం | సత్యతీర్థం | తిరుమంగై ఆళ్వారు |
| 103. | తిరుమోగూర్ | కాళమేఘ పెరుమాళ్ | స్థానకమూర్తి తూర్పుముఖం | మోగూర్వల్లి | కేతకి విమానం | క్షీరాబ్ధి పుష్కరిణి | తిరుమంగై ఆళ్వారు నమ్మాళ్వారు |
| 104. | తిరువరగుణమంగై | విజయాసన పెరుమాళ్ | ఆసనమూర్తి తూర్పుముఖం | వరగుణవల్లి తాయారు | విజయకోటి విమానం | అగ్నితీర్థం | నమ్మాళ్వారు |
| 105. | తిరువిల్లిపుత్తూర్ (శ్రీవిల్లిపుత్తూరు) (శ్రీధ్వని నవ్యపురి) | రంగమన్నారు వటపత్రశాయి | భుజంగశయనం తూర్పుముఖం | గోదాదేవి | సంశన విమానం | తిరుముక్కుళం | పెరియాళ్వారు ఆండాళ్ |
| 106. | తిరువైగుండం (శ్రీవైకుంఠం) | శ్రీవైకుంఠనాథుడు | స్థానకమూర్తి తూర్పుముఖం | మరకతవల్లి | చంద్రవిమానం | పృథుతీర్థం భృగుతీర్థం | నమ్మాళ్వారు |
| | **7. భూలోకంలో చూడలేని దివ్యదేశాలు - 2** | | | | | | |
| 107. | క్షీరసముద్రం | క్షీరాబ్ధినాథుడు | ఆదిశేషశయనం దక్షిణముఖం | మహాలక్ష్మి శ్రీదేవి క్షీరాబ్ధిపుత్రి | అష్టాంగ విమానం | క్షీరాబ్ధి | తిరుప్పాణాళ్వారు మధురకవి ఆళ్వారు తప్ప తక్కిన ఆళ్వార్లందరు |
| 108. | శ్రీపరమపదం | పరమపదనాథుడు పరవాసుదేవుడు | ఆసనమూర్తి దక్షిణముఖం | శ్రీమహాలక్ష్మి | అనంతరంగ విమానం | విరజానది | పెరియాళ్వారు, ఆండాళ్, పెరియాళ్వారు, నమ్మాళ్వారు తిరుమంగై ఆళ్వారు తిరుమళిసై ఆళ్వారు, తిరుప్పాణాళ్వారు, పొయ్గై ఆళ్వారు. |



శ్రీమతే రామానుజాయ నమః

# భగవద్రామానుజులు

కృత, త్రేతా, ద్వాపర కలియుగం ఇలా చతుర్యుగాల్లో శ్రీమన్నారాయణుడు ఎన్నో అద్భుత కార్యాలు నిర్వహించాడు. ఇక కలియుగంలో ప్రత్యక్ష దైవంగా భాసిల్లుతున్నాడనడానికి భగవద్రామానుజులు అవతార మహిమలే నిదర్శనం. రామానుజులు అవతరించినట్లయితే పరంధాముని మహిమలు మనకు బోధపడేవి కావు. అందుకే శ్రీ పెరుంబూదూరు (శ్రీభూతపురి) ఆచార్యులు పరకాల రామానుజ ఎంబార్ జీయర్ స్వాముల ఆశీస్సులతో, వారి ఆత్మీయానుగ్రహంతో భగవద్రామానుజుల చరిత్రను సంగ్రహంగా రచించడానికి పూనుకున్నాను.

## రామానుజులు జీవించిన కాలం (1017-1137)

సత్యవ్రతక్షేత్రంలోని ధర్మభూమి శ్రీపెరుంబూదూరు గ్రామంలో ఆసూరికేశవభట్టర్, కాంతిమతి దంపతులకు పింగళనామ సంవత్సరం చైత్రమాసం 12-వరోజు గురువారం (క్రీ.శ. 04-04-1017) శుక్లపక్ష పంచమీతిథి ఆర్ద్రానక్షత్రయుక్త శుభదినాన కటకలగ్నంలో వేదాంత పరిరక్షణకోసం, శ్రీరామానుజులు ప్రభవించారు. ఆయనకు 'ఇళైయాళ్వాన్' అని పేరు పెట్టారు. విష్ణుదేవుని పంచాయుధాల అవతారం (ఆదిశేషుని అవతారమని పలువురు) రామానుజులని కొందరు పరిగణిస్తారు. బ్రాహ్మణ బాలుడు పొందవలసిన అర్హతలను తండ్రి రామానుజులకు సమకూర్చారు. వేదాధ్యయనం చేసిన యువకుడైన ఇళైయాళ్వాన్ తత్త్వార్థగ్రహణకోసం తిరుప్పుట్కుళి (శ్రీగృధ్రసరోవరం) అనే గ్రామంలో నివసిస్తున్న లబ్ధప్రతిష్ఠులైన యాదవప్రకాశుల వద్ద వేదాంతం అభ్యసించడానికి వెళ్లారు. అధ్యయనం చేస్తున్న రోజుల్లోనే ఆయనకు తంజమ్మాళ్ (రక్షకాంబ) అనే కన్యకతో వివాహం అయింది. అప్పుడు ఇళైయాళ్వాన్ వయస్సు పదహారేళ్ళు.

రామానుజుల పినతల్లి. శ్రీదేవికి, కమలనయన భట్టరుకు జన్మించినవాడు గోవిందుడు. రామానుజులకంటె చిన్నవాడు. ఆయన కూడా తత్త్వాధ్యయనానికి ఆ గురుకులంలోనే చేరాడు. అప్పటి రామానుజుల వయస్సు పదునెనిమిదేళ్ళు (1035).

విద్యార్థిదశలోనే ప్రకృతికి విరుద్ధమైన, భగవతత్త్వానికి ఆనుకూల్యం లేని అభిప్రాయాలను వ్యతిరేకించడానికి రామానుజులు వెనుకంజ వేసేవారు కారు. ఆయన అభిప్రాయాలు యాదవప్రకాశులకు అంగీకారం కానందున రామానుజులను మందలించేవారు. అయినా రామానుజులు యాదవప్రకాశులను గురువుగానే భావించేవారు. రామానుజులకు 17 ఏళ్ళ ప్రాయంలో ఆయన తండ్రి విష్ణుసాయుజ్యం పొందారు. తమ 18వ ఏట రామానుజులు కాంచీపురంలో నివాసం (కుటుంబంలో) ఏర్పరచుకున్నారు.

రాను రాను రామానుజులు ఉనికిని యాదవ ప్రకాశులు సహించలేకపోయారు. ద్వేషంతో రగిలి పోతుండేవారు. తమ శుష్కసిద్ధాంతాల రక్షణకోసం రామానుజులను మట్టుపెట్టడం ఒకటే మార్గం అని నిర్ణయించుకున్నారు. 1036వ సంవత్సరంలో కాశీయాత్ర నెపంతో పవిత్రగంగానదిలో రామానుజులను ముంచి చంపాలని కుట్రపన్నారు. విద్యార్థుల తల్లుల అనుమతిలో యాదవ ప్రకాశులు యాత్రకు బయలుదేరారు. యాదవప్రకాశుల ప్రియశిష్యులు కొందరితో సన్నిహితంగా మెలగడం ద్వారా గోవిందుడికి గురువు కుట్ర తెలియ వచ్చింది. సోదరుణ్ని రక్షించడానికి తగిన అవకాశంకోసం గోవిందుడు ఎదురు చూశాడు. 700 మైళ్ళ ప్రయాణానంతరం ఒకరోజు దారిలో వింధ్యపర్వతం సానువుల్లో ఉదయాత్పూర్వం లేచి రామానుజులు కాలకృత్యాలను ఆచరించడానికి అడవిలోని తటాకం వద్దకు వెళ్లారు.



గోవిందుడు ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని యాదవప్రకాశుల పన్నాగం గురించి తెలియజేసి వెంటనే తప్పించుకొని వెళ్లిపొమ్మని చెప్పాడు. రామానుజులు గోవిందుని నుంచి విడివడి మరోమార్గం ద్వారా తిరుగు ప్రయాణం అయ్యాడు గురువు. శిష్యులు రామానుజులకోసం గాలించారు. గోవిందుడు మౌనం దాల్చాడు.

యాదవ ప్రకాశులు "క్రూరమృగాల వాత పడి రామానుజులు మరణించాడేమో! విధిరాతను తప్పించడం ఎవరికీ సాధ్యం కాదు" అని గోవిందుడిని ఓదార్చి తనలో తాము తృప్తి చెందారు. "నేను ఆశించినట్లు గంగలో మునిగి చనిపోయినా సరే. తలరాత కొద్ది ఏ ఎలుగుబంటి కౌగిట్లో చిక్కి మరణించినా ఒకటే. ఎలాగో నా ఆశయం నెరవేరింది కదా!" అని అనుకొని తమ కాశీయాత్రను కొనసాగించారు.

అడవిలో ఒంటరిగా రామానుజులు చాలా దూరం ప్రయాణించి అలసిపోయారు. దారిలో ఒక కిరాతుడు విల్లమ్ములు ధరించి, భార్యతోపాటు తారసపడ్డాడు. ఆ దంపతుల సహకారంతో పళ్ళను తిని ఆకలిని తీర్చుకున్నారు. ఇంతలో చీకటయ్యింది. కిరాతదంపతులు విడిగా పడుకోవడానికి రామానుజులకు ఏర్పాటు చేసి, సమీపంలో తామూ పడుకున్నారు. అర్ధరాత్రి వేటగాడి భార్య దప్పిక ఎక్కువై తన భర్తను నీళ్ళడిగింది. "సమీపంలోనే బావి ఉందికాని, రాత్రిపూట వెళ్లడం మంచిది కాదు. ఉదయం దప్పిక తీర్చుకోవచ్చు. పడుకో" అన్నాడు వేటగాడు. ఉదయం మెలకువ వచ్చినప్పుడు రామానుజులు తాము జనావాసం సమీపంలో ఉన్నట్లు గ్రహించారు. నిద్రమత్తులో ఒక్కరాత్రి పూటలోనే ఇన్ని వందలమైళ్లు (కాంచీపురానికి) ఎలా రాగలిగాను అని ఆశ్చర్యానికి లోనయ్యారు.

మార్గం చూపి సహకరించిన ఆ దంపతులు ఆలోచనలతో రామానుజులు గృహోన్ముఖులయ్యారు. దాహం తీరకనే వెళ్లిన ఆటవిక స్త్రీ తలపు గుండెలో దృఢంగా నిలిచి ఉంది. కాశీకి వెళ్లినకొడుకు నీరసించిన స్థితిలో ఇంటికి రావడం చూసి ఆందోళనతో "ఏమయింది" అని అడిగింది. రామానుజులు జరిగిన వృత్తాంతాన్ని వివరించారు. ఆ సమయంలో ఆయన పినతల్లి శ్రీదేవి, భార్య రక్షకాంబ అక్కడికి వచ్చారు. జరిగిన విషయాలు తెలుసుకున్నారు. తన కుమారుని సాయంవల్ల రామానుజులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారని తెలిసి శ్రీదేవి సంతోషించింది.

తన ప్రియపుత్రుడు ప్రాణాలతో తిరిగి రావడం చూసి శాంతించిన కాంతిమతి శ్రీవరదరాజస్వామి సన్నిధి కైంకర్యంలో తరిస్తున్న తిరుక్కచ్చినంబిని (కాంచీపూర్ణులు) ఆహ్వానించి రామానుజులను ఆయనకు అప్పగించి రక్షించవలసిందని కోరుకుంది. గురువుల కుతంత్రం గురించి రామానుజులు మరెక్కడా ప్రస్తావించక, ఆయన గౌరవాన్ని నిలిపారు.

**చేతికందివచ్చిన లింగం**

మూడునెలల్లో యాదవప్రకాశులు యాత్ర ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చారు. ఆయనతో గోవిందుడు రాలేదు. అతడి గురించి అడిగినపుడు తెలిసిన వివరాలు ఇవి : గంగానదిలో స్నానం చేస్తున్నప్పుడు గోవిందుని చేతికొక లింగం లభించింది.

నిశ్చేష్టుడైన శిష్యునితో గురువు "నువ్వు అదృష్టవంతుడివి. గంగాస్నానం చేసిన ఫలితం వెంటనే లభించింది. నువ్విక "అరచేయి తీసుకువచ్చిన (లింగం) నాయనార్ (ఉళ్ళంగై కొణర్న్ద నాయనార్)'' అని వ్యవహరింపబడతావని కీర్తించారు. తిరుగు ప్రయాణంలో "శ్రీకాళహస్తి క్షేత్రంలో ప్రత్యేకమైన వనంలో ఆ లింగాన్ని ప్రతిష్ఠించి పూజించమని గురువు



ఆదేశించారు. గోవిందుడు దైవఘటనను శిరసావహించి తల్లిదండ్రులకు తన వృత్తాంతం తెలియజేయమని, తాను శ్రీకాళహస్తిలోనే శివారాధన చేస్తూ ఉండిపోయాడు.

రామానుజులు ప్రాణాలతో, కంచి చేరుకున్న విషయం యాదవ ప్రకాశులకు నిరాశ కలిగించినా గోవిందుడు శైవుడైనందున కొంత ఉపశమనం చెందారు. శత్రుత్వాన్ని లోన దాచుకొని రామానుజులపట్ల ఆదరణ ప్రకటించారు.

1038 వ సంవత్సరంలో యాదవప్రకాశుల నుంచి రామానుజులు విడిపోవలసిన సంఘటన ఒకటి జరిగింది. కాంచీపుర యువరాణిపై బ్రహ్మరాక్షసుడు ఆవహించాడు. బ్రహ్మరాక్షసుణ్ణి పారదోలడానికి వెళ్లిన యాదవప్రకాశులు ఆ ప్రయత్నంలో అపజయం పొందారు. రామానుజుల సౌమ్యరూపాన్ని, దరహాసంలోని తేజస్సును చూసి, ఆయన మృదుభాషణాన్ని విని యువరాణి పరవశురాలయింది. ఆయన చెప్పినట్లు వినసాగింది. పట్టి పీడిస్తున్న బ్రహ్మరాక్షసుడు పలాయనం చిత్తగించాడు. రాజు రామానుజులపట్ల సంతోషాన్ని, కృతజ్ఞతాభావాన్ని, గౌరవాన్ని పొంది ఆయనను సత్కరించాలని భావించాడు. ఇందువల్ల యాదవులకు కోపం ఇనుమడించి రామానుజులు సాన్నిహిత్యాన్ని పూర్తిగా మాతృమూర్తి కచ్చినంబి (కాంచీపూర్ణులు–శూద్రులు)తో బాటు భగవత్ కైంకర్యంలో పాల్గొనమని ఆజ్ఞాపించింది.

ప్రాణాపాయస్థితి నుంచి బయటపడినప్పుడు అడవిలో విల్లమ్ములతో భార్యతో వచ్చి మార్గం చూపినవ్యక్తి సామాన్యమైన కిరాతుడేనా అన్న సందేహం రామానుజులకు కలిగింది. లక్ష్మణుని అంశమైన ఆయనకు అంతరంగం దండకారణ్య రాముడినే స్ఫురింపజేసింది. ఆ స్వామికి నిరంతరం దాసానుదాసుడై కైంకర్యం చేస్తుండాలన్న గాఢమైన అభిప్రాయం

కలిగింది. సీతవలె కన్పించిన ఆటవిక స్త్రీ దప్పిక తీరకనే వెళ్లడం రామానుజుల గుండెను తొలచసాగింది. వెంటనే ఆయన మదిలో లక్ష్మీనారాయణులు మెదిలారు. వేటగాడు చెప్పిన బావి కాంచీపురంలో ప్రసిద్ధిగాంచిన వీథిలోని బావిగా రామానుజులు గుర్తించారు. ఆ బావినుంచి రామానుజులు కుండ నిండుగా నీళ్ళు తీసుకువెళ్లి వరదరాజు ఆలయంలో అభిషేకానికి ఇస్తూ వచ్చారు.

యాదవ ప్రకాశులనుంచి విడిపోయిన రామానుజులు కచ్చినంబితో బాటు ఆలయ కైంకర్యంలో పాల్గొంటున్నాడు. అన్నవార్త నాథమునుల మనుమడు, శ్రీవైష్ణవ ప్రపంచంలో పరమాచార్యులుగా విలసిల్లుతున్న యామునాచార్యులనే ఆళవందారుకు (శ్రీరంగం) తెలిసింది. వెంటనే ఆయన తమ శిష్యులలో ఒకరైన పెరియనంబి (మహాపూర్ణులు) కాంచీపురానికి పంపి రామానుజులను తీసుకురావలసిందని ఆదేశించారు.

వరదుని అభిషేకంకోసం రామానుజులు వీథిభావిలో నుంచి తీర్థాన్ని తీసుకురావడం చూసి పెరియనంబి, యమునాచార్యులు రచించిన స్తోత్రరత్నాన్ని రామానుజులకు వినిపించే విధంగా వల్లిస్తూ ఆయన సమీపానికి వచ్చారు. ఆ స్తోత్రరత్నంలోని పదలాలిత్యం, అర్థగాంభీర్యం, తత్త్వవైశిష్ట్యం మొదలైనవాటిని గ్రహించి అబ్బురంతో దీన్ని రచించిన మహాత్ములు ఎవరని పెరియనంబిని ప్రశ్నించారు. ఆయనను తాను దర్శించాలనే కోరికను వెలిబుచ్చారు.

పెరియనంబి శ్రీఆళవందారు ఆదేశానుసారం తాము రామానుజులకోసం వచ్చానని, పరమాచార్యులు రామానుజులను తీసుకురమ్మని ఆదేశించినట్లు చెప్పారు. రామానుజులు అభిషేక (తిరుమంజన) తీర్థాన్ని ఆలయంలో చేర్చి, తిరుక్కచ్చినంబి, ఇతర సహవిద్యార్థుల నుంచి సెలవు తీసుకొని పెరియనంబితో శ్రీరంగానికి పాదచారిగా వెళ్లారు. అంతలో శ్రీఆళవందారు వైకుంఠ పదవినలంకరించారని తెలిసింది. మిక్కిలి దుఃఖంతో శ్రీరామానుజులు శ్రీ ఆళవందారు తిరుమేనిని దర్శించగా, యామునాచార్యులవారి చేతి మూడు వేళ్ళు ముడుచుకున్న స్థితిలో ఉండడం చూశారు. స్వామి మనసులో తీరని కోర్కెలేవో ఉన్నాయని భావించి, సమీపంలో ఉన్న వారి శిష్యులను ప్రశ్నించారు. వాళ్ళు ఆచార్యులు సంకల్పించిన ఆశయాలను వివరించారు.



1. వ్యాసపరాశరులు వైష్ణవ దర్శనానికి చేసిన ఉపకారాన్ని తలచి, ఆ మహర్షులపేర్లను తమ విద్యార్థుల్లో అర్హుడైన వ్యక్తికి పెట్టాలి.

2. నమ్మాళ్వార్ తిరుమొళికి వ్యాఖ్యానం రచించాలి.

3. వ్యాసుల బ్రహ్మసూత్రాలను విశిష్టాద్వైత సిద్ధాంత పరంగా భాష్యాన్ని రచించాలి.

వీటిని నెరవేర్చడం తనకు బాధ్యతగా భావించిన రామానుజులు, ఆ అభిప్రాయాన్ని పైకి ప్రకటించారు. వెంటనే ముడుచుకున్న వేళ్లు యథాస్థితికి వచ్చాయి. రామానుజులు రంగనాథుని సైతం దర్శించకనే కంచికి వెనుతిరిగారు.

### భవిష్యత్ ప్రణాళిక

కాంచీపురానికి తిరిగి వచ్చిన రామానుజులకు స్పష్టంగా మూడు కర్తవ్యాలు గోచరించాయి.

ఆళవందారులకు తర్వాత శ్రీవైష్ణవ కులపతుల పీఠం తమకోసం ఉన్నదనే భావన ఆయనకు కలిగింది. అందుకు తమ అర్హతను పెంచుకోవడానికి ప్రయత్నం మొదలుపెట్టారు. తిరుక్కచ్చినంబిని (కాంచీపూర్ణులు) ఆచార్యులుగా వరించి పంచసంస్కారాలను పొంది ఆత్మయాత్రకు సన్నద్ధం కావాలని భావించారు. ఆ సందర్భంగా

తిరుక్కచ్చినంబిని తమ ఇంట విందు ఆరగించడానికి అనుగ్రహించాలని ప్రార్థించారు. భార్యతో తిరుక్కచ్చినంబికి భోజనం సిద్ధం చెయ్యమని చెప్పి, ఆయన తిన్న తర్వాత భుక్తశేషాన్ని తాము ఆరగించి పునీతులవ్వాలని ఆశించారు.

కాంచీపూర్ణులు రావడం ఆలస్యం కావడంతో ఆయనకోసం రామానుజులు ఆలయానికి వెళ్లారు. రామానుజుల ఇంటికి వెళ్లాలనే ఉద్దేశంతో కైంకర్యాన్ని మధ్యలో నిలిపి కచ్చినంబి బయలుదేరారు. ఇద్దరూ వేర్వేరు మార్గాలలో వెళ్లడంవల్ల పరస్పరం తారసపడలేదు. భర్తరాకకోసం ఎదురుచూసిన రామానుజుల భార్య కచ్చినంబికి భోజనంపెట్టి, ఆయన భుజించిన తర్వాత ఆకును తీసివేసి శుభ్రం చేసి, స్నానంచేసి బయటికి రాగానే, రామానుజులు ఇంటికివచ్చి, విషయం గ్రహించి ఆమెను కోప్పడ్డారు.

“పరమ భాగవతులను ఆరాధించే పద్ధతి ఇదేనా? అని మండిపడ్డారు. ఆమె తాను తప్పేదీ చెయ్యలేదని వాదించింది. రామానుజులు కచ్చినంబి వద్దకుపరుగున వెళ్లి జరిగిన అపకారానికి పరిహారం ఏమిటని అడిగారు. కచ్చినంబి ఆయనను పలువిధాలుగా ఓదార్చారు. అప్పటికి రామానుజులు 22 ఏళ్ళ ప్రాయం వారు.

తిరుకచ్చినంబి తిరుమలకు వెళ్లి కొంతకాలం తర్వాత తిరిగి వచ్చారు. విషయం తెలిసి రామానుజులు ఆయన దర్శనార్థం వెళ్లారు. చాలా రోజుల తర్వాత ఆయనను చూడగానే రామానుజులు అమితానందం పొందారు. పరస్పరం పలకరించుకొని సంతృప్తి చెందారు. కొంతసేపు మాట్లాడుకున్న పిదప రామానుజులు పరమ భాగవతులైన గురువును చూసి “మహాత్మా! చాలా కాలంగా నాకు కొన్ని సందేహాలు మనసులో మెదలుతున్నాయి. దైవసమానులైన మీరు వరదరాజస్వామి నడిగి నా సందేహాలను నివృత్తి చెయ్యాలి. (కాంచీపూర్ణులు వరదరాజ స్వామితో సంభాషించగలిగే వారని



ప్రతీతి) అప్పుడే నా చిత్తం శాంతిస్తుంది. నా బాధలను మీతో తప్ప మరెవ్వరితో పంచుకోగలను?” అని అన్నారు.

“నీ విజ్ఞప్తిని పరమాత్ముని ముందు నివేదిస్తాను” అని కాంచీపూర్ణులు పేర్కొన్నారు.

మరుసటిరోజు రామానుజులు తిరుక్కచ్చినంబిని చూడడానికి వెళ్లినప్పుడు ఆయన ఇలా అన్నారు. “వత్సా నిన్న రాత్రి వరదులు నీతో చెప్పమన్న అంశాలు ఇవి”.

1. పరమమైన బ్రహ్మాన్ని నేనే, ప్రపంచానికి కారణమైన ప్రకృతికీ కారణమైనవాణ్ని నేనే  (పరత్వం నేనే)

2. జ్ఞానశిఖామణీ! జీవుడికి, దేవుడికి భేదం ఉన్నది. ఇది నిశ్చయ సిద్ధాంతం (భేదమే దర్శనం)

3. ముక్తిని పొందాలని భావించేవారికి, పరమాత్మ దివ్యచరణాలకు ఆత్మను శరణాగతి చెయ్యడమొక్కడే శ్రేష్ఠమైన మార్గం (ఉపాయం ప్రపత్తియే)

4. అంత్యకాలంలో, ప్రాణ నిర్గమన సమయంలో నన్ను స్మరించకపోయినా నా భక్తులకు ముక్తి తప్పక లభిస్తుంది. (అంతస్మృతి తప్పని సరికాదు)

5. నా భక్తులు మరణించిన వెంటనే పరమపదాన్ని పొందుతారు (శరీరావసానంలో మోక్షం)

6. సకల సద్గుణాల ప్రోవైన పెరియనంబిని ఆశ్రయించు. (పెరియనంబి దివ్యచరణాలను ఆశ్రయించడం)

పై ఆరు విషయాలను నేను చెప్పినట్లు వెంటనే రామానుజులకు తెలియజెయ్యాలి.

వీటిని విన్నంతనే రామానుజులు ఉన్మాదివలె గంతులేశారు. వరదుని ఆలయంవైపు నేలపై సాగిలపడి నమస్కరించారు. చాలా కాలంగా ఆయనను వేధిస్తున్న సందేహాలకు సమాధానాలు లభించాయి. వీటిని గురించి ఆయన కాంచీపూర్ణులతో తప్ప మరెవ్వరిలోను ప్రస్తావించలేదు.

ఈ రామానుజుల సిద్ధాంతాలు జీవితధర్మాలను ప్రస్ఫుటంగా తెలియజేస్తున్నాయి.

తొలి కర్తవ్యంగా వరదుని ఆదేశానుసారం పెరియనంబిని (మహాపూర్ణులు) ఆచార్యులుగా స్వీకరించి, పంచసంస్కారాలు ఆయన వద్ద పొందడానికి శ్రీరంగానికి రామానుజులు బయలుదేరారు. ఇద్దరూ దారిలో మధురాంతకంలో కలిశారు. ప్రణామం చేసిన రామానుజులను పెరియనంబి ఆలింగనం చేసుకున్నారు. రాముడి సన్నిధిలో విశ్రాంతి తీసుకున్నారు. పెరియనంబిలో రామానుజులు “ఇప్పుడే ఉపదేశం చేసి దీవించండి” అని అడగ్గా ఆయన కాంచీపురంలో వరదుని సన్నిధిలో ఉపదేశిస్తాను అన్నారు. కాని రామానుజుల ప్రార్థనను మన్నించి మధురాంతకం రామసన్నిధి ప్రాకారం వద్ద వకుళ వృక్షంకింద పంచసంస్కారాలను గావించారు.

పెరియనంబి తొలుత తిరుమంత్రోపదేశం చేసి, తర్వాత మంత్రరత్నమనే ద్వయాన్ని నియమానుసారం ఉపదేశించారు. శిష్యుని ప్రార్థనను అంగీకరించి, పెరియనంబి తమ పత్నితోబాటు కాంచీపురం వెళ్లారు. రక్షకాంబకు సమాశ్రయం అనే పంచసంస్కారాలను ఆచార్యులతో చేయించి, తమ గృహంలోని ఒక భాగంలో ఆచార్యులను ఉంచారు. తమిళవేదం తిరువాయ్‌మొళి మూలపాఠాన్ని తమ గురువు వద్ద సంత చెప్పసాగారు.

శ్రీవైష్ణవ ధర్మ వైశిష్ట్యాన్ని, ఆచార్యుల గొప్పతనాన్ని గ్రహించని రక్షకాంబ తమ నైష్ఠిక ఆచారం గొప్పదని భావించి ఆ విధంగా ప్రవర్తించసాగింది.



రామానుజులు ఎంత అనునయించినా ప్రయోజనం లేకపోయింది. రామానుజుల వ్యక్తిగత జీవితం క్రమంగా సమాజ జీవితంగా వికసించ సాగింది. ఆయన వద్దకు పలువురు రావడం మొదలుపెట్టారు. ఆయన కీర్తి, ఆత్మగుణౌన్నత్యం సర్వత్రా వ్యాపించి పరిమళాన్ని వెదజల్ల సాగింది.

రామానుజులగు, ఆయన భార్యకు నడుమ విభేదాలు పెరగసాగాయి. కులాల మధ్య తారతమ్యాల పాటింపు ఆమెకు ఎక్కువగా ఉండేది. ఆమె కారణంగా ఆచార్యులకు అపచారం జరిగింది. రామానుజులు ఎంత చెప్పినా, ఆమె సర్దుకు పోకపోవడంతో గృహస్థజీవితం గ్రహపాటుగా మారింది. ఇటువంటి సమయంలో చెప్పకనే సన్న్యాసం తీసుకోవచ్చన్నది పెద్దలసలహా. రామానుజులు ఎంతో సహనం పాటించారు.

క్రమంగా రక్షకాంబ వ్యవహారం విపరీతం కావడంతో ప్రశాంతంగా అయితే దృఢంగా “ఇక నీతో కలిసి జీవించడం సాధ్యం కాదు” అని చెప్పారు. రక్షకాంబ కోపంతో పుట్టింటికి వెళ్లిపోయింది. పరమాత్మ దివ్యసౌందర్యాన్ని, గొప్పతనాన్ని చెప్పినప్పుడు గురుకులం ఆయనను చంపడానికి పూనుకుంది. శ్రీవైష్ణవధర్మాన్ని ఆచరించాలనుకున్నప్పుడు ఆయన సాంసారిక జీవితం కుంటుపడింది.

ఆయనకు 30 నుంచి 40 ఏళ్ళ వయస్సుకాలంలో జరిగిన అనేక సంఘటనలు సన్న్యాసం తీసుకోవడానికి ప్రోత్సాహం కల్పించింది.

### త్రిదండం దాల్చిన ముని

పరమాచార్యులు ఆళవందార్ గృహస్థాశ్రమ జీవితం గడిపి, పిదప సన్న్యాసియై ప్రసిద్ధి గాంచారు. ఆయన చరిత్ర రామానుజుల మదిలో అనేక దృశ్యాలను చిత్రీకరించింది.

### ముదలియాండాన్ (దాశరథి)

తర్వాత ఆయన మదిలో మెదలిన వారు భూమి, కమల అనే తమ ఇద్దరి తోబుట్టువుల్లో భూమియొక్క సంతానమైన దాశరథి అనే ముదలియాండాన్. ఆయన గొప్ప సంప్రదాయవాది. అన్నిటినీ త్యజించిన యతిరాజు (రామానుజులు) దాశరథిని త్యజించలేదు. ముదలియాండాన్ సైతం రామానుజులను నీడలా వెన్నంటి ఉన్నారు. యతిరాజుసైతం ఆయనను తన త్రిదండంగా భావించేవారు.

### కూరత్తాళ్వారు (శ్రీకూరేశులు)

రామానుజులకంటె వయస్సులో, జ్ఞానంలో, శీలంలోనూ ఉన్నతులైన వారు శ్రీకూరేశులు. తమ శిష్యులలో ఉత్తములుగా యతిరాజు చేత గౌరవింపబడినవారు. పాండిత్యం, పవిత్రమైన నడవడిక, దయాగుణం, వైరాగ్యగాఢత, అన్నిటా సమగ్రత సాధించిన కూరత్తాళ్వారును శిష్యులుగా పొందడం ద్వారా శ్రీరామానుజుల గౌరవం హిమవత్పర్వతమంత పెరిగింది.

### యతీంద్రుల ప్రభావం

యతిరాజు తమ దివ్యమైన శరీరంపై పన్నెండు తిరునామాలతో ప్రకాశిస్తుండగా ముదలియాండార్, కూరత్తాళ్వార్ తమకు ఇరువైపులా సేవిస్తుండగా, మఠాన్నాశ్రయించిన వారికి ఉపదేశించే సోయగం అద్భుతంగా అలరారేది. ద్రోణాచార్యులకు ఏకలవ్యుడివలె ఆళవందారుకు తాను శిష్యుడనని రామానుజులు చెప్పుకునేవారు. కాని యతిరాజును సేవించినవారు, వారి భాషణాన్ని విన్నవాళ్లు ఆళవందారుకంటె వీరే గొప్పవారని కీర్తించేవారు.

రామానుజుల పూర్వాశ్రమ గురువు యాదవ ప్రకాశుల తల్లి పండుముసలి. ఆమె యతిరాజుమఠంలో ఆయనను కొలుస్తూ, ఆయన



దివ్యభాషణాలను వింటూవచ్చారు. వేదాంతార్థాలను ఇంతకు ముందు ఎవరూ వివరించనట్లు సరళభాషలో చక్కగా వివరిస్తున్న రామానుజులను అవతార పురుషుడిగానే ఆమె పరిగణించారు. తన కుమారుడు ఇటువంటి మహాత్ముణ్ణి విడిచి బాధపడుతున్నాడు కదా! అని ఆమె దుఃఖించారు. కుమారుడు ఎంతటి పండితుడైతేనేమి? భగవత్కృప కావద్దా? యతిరాజు వంటి శిష్యుని పరచర్యలు ఉండవద్దా? ఇక అందరికి యతిరాజే సద్గతి అని అనుకుంటూ ఇంటికి వెళ్లారు.

### గురువు శిష్యులయ్యారు – శిష్యులు గురువయ్యారు

యాదవప్రకాశులు ముదిమి కారణంగా, మానసికమైన అలసటవల్ల విశ్వాసం నశించి నిరాశతో జీవిస్తున్నారు. తల్లి హితబోధ ఆయనకు ఓదార్పు కలిగించింది. నూతనోత్సాహం కలిగించింది. యతిరాజుతో ఆంతరంగికంగా సంభాషించగల గౌరవాన్ని పొందిన కచ్చినంబియే తనకు గతి అని ఆలయానికి వెళ్లి ఆయన వద్ద తన మానసిక వేదనను వెలిబుచ్చారు. మానసిక ప్రశాంతత కావాలన్నారు. వరదుల మనసు నెరిగి చెప్పమన్నారు.

మరుసటి రోజు వరదుల అభిప్రాయంగా కచ్చినంబి యాదవప్రకాశుల వద్ద ఇక అందరికీ ఉన్న ఏకైక గతి యతిరాజేనని, ఇదే వరదరాజస్వామి నిశ్చితాభిప్రాయం' అన్నారు.

సంశయాన్ని విడిచి వెంటనే యాదవరాజు యతిరాజు మఠానికి వెళ్లారు. ఊహించని ఆయన రాకను అందరూ ఆసక్తిగా చూశారు. ఇంతవరకు ఆయన రామానుజులను శిష్యులుగానే పరిగణించారు. యతిరాజును ఇప్పుడు చూసి దిగ్భ్రమ చెందారు. కూరత్తాళ్వారు వంటి జ్ఞాని ఆయనపట్ల దర్శిస్తున్న గురుభావాన్ని చూశారు.

యాదవ ప్రకాశులను చూసి యతిరాజు అత్యంత గౌరవంతో ఆహ్వానించారు. ఇరువురూ తత్త్వచర్చను కొనసాగించారు. స్పష్టతకోసం యాదవప్రకాశులు అడిగిన అనేక ప్రశ్నలకు కూరత్తాళ్వారు దృఢమైన, లోతైన సమాధానాలు చెప్పారు. రామానుజుల వివరణలను, వ్యాఖ్యానాన్ని ఉదాహరణలుగా చూపించారు.

**గోవింద జీయర్**

ఈ సంభాషణానంతరం యాదవ ప్రకాశులు రామానుజుల దివ్యచరణాలపై వాలి నమస్కరించి తన్ను అనుగ్రహించమని ప్రార్థించారు. పంచసంస్కారాలతో బాటు, భాగవతసన్న్యాసాశ్రమం కావాలని స్వీకరించారు. అప్పుడు వారి వయస్సు 80 ఏళ్ళు.

గురువు శిష్యులయ్యారు. శిష్యులు గురువయ్యారు. ప్రపంచం ఆశ్చర్యం పొందే ఈ అరుదైన సంఘటన రామానుజుల జీవితంలో విశిష్టవృత్తాంతమయింది. యాదవ ప్రకాశులు శ్రీవైష్ణవులుగా మార్పుచెందిన తర్వాత రామానుజులకు తమ పూర్వాశ్రమ సోదరుడు గోవిందుడు జ్ఞప్తికి వచ్చాడు. గోవిందుడు శైవధర్మాన్ని పాటిస్తున్నాడు. గోవిందుని శ్రీవైష్ణవుడిగా మార్చి తమతో కలుపుకోవాలని యతిరాజు నిశ్చయించారు. వెంటనే ఆయన (అమ్మాన్) తిరుమల నంబికి (మేనమామ శ్రీ శైలపూర్ణులు) ఒక లేఖ రాశారు. యతిరాజు కోరిక ప్రకారం తిరుమలనంబి గోవిందునికోసం శ్రీకాళహస్తి వెళ్లారు.

**తమ్ముడూ తిరిగి వచ్చాడు**

గోవిందుని వద్దకు వచ్చిన తిరుమలనంబి రామానుజులు సన్న్యాసం స్వీకరించి యతిరాజుగా ప్రసిద్ధిపొందడం, ఆయనగురువు యాదవప్రకాశులు యతిరాజు శిష్యుడు కావడం తెలిపి, గోవిందుడు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. శ్రుతి, స్మృతి, ఇతిహాస, పురాణాల ఆధారాలను



వివరించారు. వీటన్నింటిని విన్న గోవిందుడు తిరుమల నంబికి నమస్కరించి, తన్ను ఉద్ధరించమని ప్రార్థించాడు. యతిరాజు ఆశీస్సులే నీలో మార్పు తీసుకొచ్చింది. ఆయన లేఖ ద్వారా నన్ను ఆదేశించారు. ఇక నాతోనే ఉండమని తిరుమల నంబి చెప్పారు. తర్వాత ఆయనకు పంచసంస్కారాలు గావించి తిరుపతికి తీసుకొని వెళ్లారు. గోవిందుని అంతరంగం రామానుజుల అనుగ్రహాన్ని కొనియాడింది.

**శ్రీరంగం పిలుపు**

శ్రీ వైష్ణవ నాయక పీఠమైన శ్రీరంగంలోనివారు యతిరాజు యొక్క నూతన ప్రగతిని విని ఆనందించారు. యతిరాజును వెంటనే శ్రీరంగానికి ఆహ్వానించాలని భావించి రంగనాథుని భక్తులు ఒక తంత్రాన్ని పన్నారు. ఆళవందారుల పుత్రుడు శ్రీరంగనాథస్వామి ఆలయ గాయకులు, దేవగానం ఆలపించడంలో నిష్ణాతులు. ఆయనపేరు వరరంగార్యులు. ఆయనను కాంచీపురానికి పంపి, పరమభాగవతోత్తములైన రామానుజులకు దివ్యప్రబంధగానం, సంగీతం విన్పింపజేసి, అందులో లయం గావించి, వరదరాజస్వామి ఆదేశంగా కచ్చినంబి కంచినుంచి రామానుజులను శ్రీరంగానికి తీసుకురావాలన్నదే ఆ పన్నాగం. వారి పన్నాగం విజయం సాధించింది.

శ్రీరంగ ఆలయ గాయకులు కంచి ఆలయానికి వెళ్లారు. అక్కడ స్వామిముందు నిల్చొని, తన్ను మరచి గానం చేశారు. వీనుల విందుగా ఆ గానామృతానికి వరదరాజస్వామి పరవశించి గాయకుల వశమయ్యాడు. గానమాధుర్య ప్రియభావంతో వరదరాజస్వామి వరమివ్వడానికి సిద్ధపడ్డాడు.

వరరంగార్యులు వరమడిగారు 'యతిరాజును బహుమతిగా తమకు ఇవ్వాలి. ఇదే శ్రీరంగనాథుని కోరిక, అన్నారు. మోసపోయాము కదా! అని

వరదరాజస్వామి, అక్కడ సమావేశమైన తిరుక్కచ్చినంబి మొదలైనవారు భావించారు.

**యతిరాజు ఉదయవరయ్యారు (1056)**

ముదలి యాండార్ (దాశరథి), కూరత్తాళ్వారు మొదలైన అనుచర శిష్యగణంతో రామానుజులు శ్రీరంగం బయలుదేరారు. తిరుక్కచ్చినంబి వద్ద కన్నీటితో సెలవు తీసుకున్నారు. దివ్య ప్రబంధ గాయకుల ననుసరించి శ్రీరంగం వెళ్లారు. యతిరాజు రాకను తెలుసుకొని (రంగనాథ సన్నిధి మర్యాదలతో) పెరియనంబి నాయకత్వంలో రంగనాథ సన్నిధి వైష్ణవులు ఉత్తరకావేరి వరకు ఎదురువచ్చి ఆహ్వానం పలికారు.

శ్రీరంగపట్టణంలోకి ప్రవేశించిన తర్వాత సంప్రదాయానుసారం రంగనాథుని సమీపించి, దివ్య చరణాలకు ప్రణమిల్లి స్తుతించారు రామానుజులు. 'రండి మా ఉదయవరే (నన్ను కలిగినవాడా! నాయకుడా!) అని అనుగ్రహించాడు రంగనాథుడు. ఇక ఉభయ విభూతి (ఇహపరలోకాలు) ఐశ్వర్యం మీరు నిర్దేశించినట్లు కొనసాగుతుందని అనుగ్రహించాడు శేషశయనుడు.

నాటినుంచి శ్రీరంగాలయంలోని కార్యక్రమాలు క్రమంగా ఉదయవర్ బాధ్యతగా మారింది. రంగనాథుని హృదయం ఎరుగని కొందరు ఆలయ ఉద్యోగులు చూపిన వ్యతిరేకత రామానుజుల దయామృత ప్రవాహంలో ఎదురీదలేక నశించాయి. పెరియనంబి చక్కటి మార్గదర్శకంలో ఆలయకార్యక్రమాలతో బాటు, శ్రీ ఆళవందారు ప్రియశిష్యుల ద్వారా అర్థవిశేషాలను అడిగి తెలుసుకునే ప్రయత్నంలోను రామానుజులు ఆసక్తి కనబరిచారు.

పెరియనంబి (మహాపూర్ణులు) యతిరాజు పట్ల ఆదరణతో "మరిన్ని విశేషార్థాలను శ్రీ ఆళవందారుల మరో శిష్యులైన తిరుక్కోట్టియూరునంబి (గోష్ఠీపూర్ణులు) మొదలైన వారి వద్ద అడగండి" అన్నారు.



**18 పర్యాయాలు నడిచారు**

క్షణమైనా ఆలస్యం చెయ్యక వెంటనే ఉదయవర్ శ్రీరంగం నుంచి తన పరివారంతో తిరుక్కోట్టియూరు వెళ్లారు. ఊరిలో ప్రవేశించగానే తన అనుచరులను ఆపి, మిక్కిలి వినయంతో నంబి నివసిస్తున్న చోటును అడిగి తెలుసుకొని ఆ వీధిలో దండప్రణామాలాచరిస్తూ వెళ్లారు.

తిరుక్కోట్టియూరు నంబి, ఇలా ప్రణామాలతో వచ్చిన రామానుజుల వైపు చూడలేదు. పట్టించుకోలేదు. ఈయన రాగానే నంబి శ్రీరంగానికి బయలుదేరారు. ఉదయవర్ ఆయన వెంట పయనమయ్యారు.

శ్రీరంగనాథుని సేవించినప్పుడు నంబిని కటాక్షించి "రామానుజులకు సచ్ఛిష్యలక్షణం సంపూర్ణంగా ఉంది. పవిత్రుడు. మానవజాతిని ఉద్ధరించడానికి వచ్చినవాడు. ఆయనకు తిరుమంత్రాన్ని ఉపదేశించవచ్చు" అని శ్రీరంగనాథస్వామి చెప్పారు.

ఆలయం నుంచి వెనుతిరిగిన నంబి వద్దకు వచ్చి రామానుజులు ప్రణామం చేసినప్పుడు ఊరికి రండి, అని చెప్పి వెళ్లిపోయారు. ఉదయవర్ కూడా ఆయనను అనుసరించి మరుసటిరోజు తిరుక్కోట్టియూర్ వెళ్లి ముందు చేసినట్లే ప్రణామాలు చేసి ఆయన ముందు నిలుచున్నారు.

నంబి 'ఈ రోజు వెళ్లి మళ్ళీ రండి' అన్నారు. ఈ విధంగా 18 సార్లు రామానుజులను శ్రీరంగానికి, శ్రీగోష్ఠీపురానికి తిప్పారు.

ఉదయవర్ మరో దారి లేక శ్రీరంగానికి విచ్చేశారు. అప్పుడు తిరుక్కోట్టియూర్ నంబి శిష్యులొకరు రంగనాథుని దర్శించడానికి శ్రీరంగం వచ్చారు. ఆయనతో రామానుజులు 'ఇది సబబేనా? అర్చకుడైన నాపై దయ చూపరాదా? అని ప్రశ్నించారు.

ఈ మధ్యకాలంలో శ్రీరంగాలయంలో మరమ్మత్తు పనులు చేపట్టారు ఉదయవరు. వంటశాలలో క్రమం తప్పక తళిగలను (భగవన్నివేదార్థమైన అన్నాదులు) సిద్ధం చేసి, అమృతం చేయించి, వినియోగించడానికి పలు ఏర్పాట్లు చేశారు. సన్నిధి ఆదాయం పెంచే విధంగా విక్రయ తళిగలు సిద్ధమయ్యాయి. మంటపాలు, నందనవనాలు, పూలతోటలు, వైద్యాలయాలు, గ్రంథాలయాలు మొదలైనవన్నీ శ్రీరంగని దివ్యావరణంలో సక్రమంగా నిర్వహింపబడేటట్లు చేశారు.

పేయాళ్వారు, పెరియాళ్వారు, తొండరప్పొడి ఆళ్వార్లు ఇష్టపడిన నందనవన కైంకర్యానికి విశిష్టమైన ఏర్పాట్లను గావించారు. వీటి బాధ్యతల్ని సమర్థతతో నిర్వహించగల అధికారిగా అకళంకుని నిర్ణయించడం ఆయన బుద్ధి సూక్ష్మతను తెలియజేస్తున్నది.

**చోళరాజు సామంతుడు అకళంకుడు ఉదయవరులతో కలిసిన సుందరఘటన**

రామానుజులు యతిరాజై, శ్రీరంగం చేరి ఉదయవరు రంగనాథుని సంపదల్ని సమీకరించి సరిదిద్దుతున్న సేవలో లీనమైనవేళ విషయం గ్రహించి, భక్తులు శ్రీరంగని ఆస్తులైన తమను కూడా సరిదిద్ది, సేవకై వినియోగించుకోవాలని దేశంలో పలుప్రాంతాల నుంచి వచ్చి ఆయన పాదాలను ఆశ్రయించసాగారు.

**నిద్రించని విల్లి (ధనుర్దాసు)**

శ్రీరంగం సమీపంలోని ఉదయూరును రాజధానిగ చేసుకొని చోళసామంతుడొకడు ఆ ప్రాంతాన్ని పాలించేవాడు. అతడిపేరు అకళంకుడు. అతడికి రక్షకుడిగా విల్లి (ధనుర్దాసు) అనే అంగరక్షకుడుండేవాడు. నిద్రచెంత రానీక ఎల్లప్పుడు మెలకువతో రాజును రక్షిస్తూ వచ్చిన ఆ మల్లుడు బోయకులస్థుడు. శ్రీరంగం తర్వాత తిరువెళ్ళఱైలో నివసిస్తూ వచ్చిన అతడికి



పొన్నాయ్చ్చి (హేమాంగి) అని ఒక అందమైన ప్రేయసి, ఉండేది. సౌందర్యమంతా ఒక్కచోట రాశిపోసినట్లుగా స్వర్ణలత వంటి ఆమె కళ్లసోయగానికి పరవశించి మరులుగొన్నాడు విల్లి.

ఆమె వీథి వెంట నడుస్తున్నప్పుడు వస్త్రాలను భూమిమీద పరచి నడిపించేవాడు. గొడుగు పట్టుకొని తీసుకువెళ్లేవాడు. ప్రజలు హేళన చేసేవారు. రామానుజులు కూడా ఈ వినోదప్రాయమైన దృశ్యాల్ని చూశారు. వెంటనే ఒక శిష్యుడిని పిలిచి ఆ మల్లుడిని తీసుకురమ్మని ఆదేశించాడు.

రామానుజులు పిలుపును ఆమోదించి, తన భార్యను గొడుగుతోబాటు ఒకవైపు నిలబెట్టి, ఉదయవరు వద్దకు వచ్చి మిక్కిలి వినయంతో నమస్కరించి నిలుచున్నాడు.

ఉదయవరు విల్లిని (ధనుర్దాసు) చూసి “వత్సా! నువ్వు పగటిపూట, అందరూ చూస్తుండగా సిగ్గువిడిచి భార్యకు గొడుగు పడుతూ వెళ్తున్నావు కదా! ఆమె వద్ద ఎటువంటి విశిష్టతను చూశావు? అని అడిగారు.

“స్వామీ! ఆమె కళ్ళు చాలా అందమైనవి. ఆ కళ్ళ సోయగానికి నేను దాసుణ్ణయ్యాను. ఆ నయన పుష్పాలు ఎండలో కమిలి పోకుండా ఉండాలని గొడుగు పట్టుకొని వచ్చాను”. అన్నాడు విల్లి.

“అలాగా! గొప్ప రసికుడవే. ఇంతకంటె అందమైన కళ్ళను చూస్తే, అందులోనూ లీనమవుతావా?” అని ప్రశ్నించారు.

“సందేహమేమి? అటువంటి కళ్ళు ఈ ప్రపంచంలో మరెక్కడా ఉండవనుకుంటున్నాను” అన్నాడు విల్లి.

‘చూపించినట్లయితే!’

‘అందులో మమేకమై ఆరాధిస్తాను’

వెంటనే ఉడయవరు 'నా వెంటరా! అని తమతోబాటు ధనుర్దాసును తీసుకొని వెళ్లి శ్రీరంగని దివ్యసముఖాన నిలిపారు. "సుందరా! తిరుప్పాణాళ్వార్ వంటివారికి చూపించిన నీ కళ్ళ సొగసును, ఇదిగో ఇక్కడున్న విల్లికి చూపించి అనుగ్రహించాలి". అని ప్రార్థించారు.

శ్రీరంగనాథస్వామి తన నేత్ర దర్శనాన్ని ప్రసాదించాడు. సుందరుని అనుగ్రహ వీక్షణంలో బంధీ అయిన మల్లుడు మైమరచి, మనస్సు ద్రవించి, అమృతాన్ని ఆస్వాదించిన తన కళ్ళు ఇక మరోదృశ్యాన్ని చూడలేవనే స్థాయిని అందుకున్నాడు. ఆనందబాష్పాలు రాలుస్తూ, శరీరం గగుర్పాటుకు లోనవుతుండగా స్థాణువై నిలిచాడు.

ఆ నాటి నుంచి విల్లి ఉడయవరుకు దాసుడై శ్రీరంగనాథుని నేత్ర సౌందర్యానికి రక్షకుడై, కరవాలాన్ని పట్టుకొని, భగవత్ కైంకర్యంలో లీనమయ్యాడు.

## వండవిల్లి, చెండవిల్లి

అకలంకుడి వద్ద విల్లి మేనల్లుళ్ళు వండవిల్లి, చెండవిల్లి పనిచేస్తుండే వారు. మేనమామను అనుసరించి వాళ్లిద్దరూ ఉడయవరును ఆశ్రయించి పంచసంస్కారాలు పొంది దాసులయ్యారు. రాజుద్వారా ఆ బోయలు పొందుతూ వచ్చిన జీతభత్యాలను జీయర్ (రామానుజులు) దివ్యచరణాల వద్ద సమర్పించేవారు. రాజసేవానంతరం, భాగవతసేవలో తరిస్తూ మఠంలోని ప్రసాదాలతో తమ దేహయాత్రను కొనసాగించేవారు. ఉడయవరు సేవలో వారి యాత్రను కొనసాగించేవారు. ఉడయవరుసేవలో వారి ప్రవర్తన, ఆచారవ్యవహారాలు, మాటతీరు మొదలైనవన్నీ సత్త్వగుణ సంపన్నమై వారిలో దివ్యత్వం పొడచూపింది. ఇటువంటి పవిత్రమైన మార్పులను గమనించిన రాజు వారి గురించి తెలుసుకొని, ఉడయవరు ఔన్నత్యాన్ని గ్రహించారు.



పరమ భక్తులుగా మార్పుచెందిన బోయలను తన సేవనుంచి మినహాయింపు నిచ్చి, వారికిస్తున్న భత్యాన్ని మాత్రం పంపేవాడు.

ఈ విషయం తెలుసుకున్న తర్వాత రామానుజులు శ్రమఫలితం కాని ఆ సంపాదనను తృణీకరించారు. జీయరు యొక్క ఉన్నత సంస్కారానికి ముగ్ధుడైన రాజు, బోయల ద్వారా జీయరును దర్శించి, ప్రణామాలర్పించి ఆయనకు భక్తుడయ్యాడు. తర్వాత రామానుజులు నియమించిన బాధ్యతల్ని స్వీకరించాడు.

ఉడయవరు నాయకత్వంలో శ్రీరంగనాథాలయ సంపదతో బాటు, జ్ఞానసంపద, ఆధ్యాత్మిక సంపద వృద్ధి చెందాయి. భక్తజన ప్రవాహం కావేరినదీ ప్రవాహం పోటీ పడింది.

ఉద్యానవనాలతో శోభిల్లే శ్రీరంగం నుంచి యతిరాజుకీర్తి అష్టదిశలకు పరిమళాలను వ్యాపింప జేసింది.

## తిరుక్కోట్టియూరునంబి (గోష్ఠీపూర్ణుల) ఆహ్వానం

శ్రీ రామానుజులకు పంచసంస్కారాలు చేసి, మంత్రమైన ద్వయ మంత్రాన్ని అనుగ్రహించిన పెరియనంబి (మహాపూర్ణులు) తమ కుమారుడు పుండరీకాక్షుని శిష్యునిగా స్వీకరించమని రామానుజుల దివ్యచరణ సన్నిధికి చేర్చారు.

తిరుక్కోట్టియూర్ నంబి కూడా రామానుజుల ఆర్తిని, ఆత్మగుణ సౌందర్యాన్ని గురించి విని, వారిని ప్రత్యక్షంగా తనను కలుసుకొమ్మని ఆహ్వానించారు.

'త్రిదండం, యజ్ఞోపవీతాలతో తామొక్కరే రావాలి అనే నిబంధనను విధించారు. అమితానందంతో తమతో బాటు ముదలియాండాన్ (దాశరథి), కూరత్తాళ్వారు (కూరేశుడు) లను తీసుకొని వెళ్లారు. ఉడయవరు

గోష్ఠీపూర్ణులకు పాదాభివందనం చేశారు. 'మీరొక్కరే రావాలని చెప్పాను కదా! వీళ్లనెందుకు తీసుకువచ్చారు?' అని నంబి అడిగారు.

'ఆర్యులు దండం, జన్నిదాలతో రమ్మన్నారు కదా? వీళ్లను దండం, జన్నిదాలుగా భావించి తీసుకువచ్చాను' అన్నారు రామానుజులు.

నంబి "త్రిదండం ఎవరు? పవిత్రం (జన్నిదం) ఎవరు?" అని అడిగారు. దాశరథిని చూపి త్రిదండమని, కూరేశులను చూపి పవిత్రమని పేర్కొన్నారు.

"అయితే వీళ్లకి తప్ప మరెవ్వరికీ ఈ అర్థం చెప్పవద్ద"ని ఆదేశించి, శుభాల నొసగే పదాలను ఉపదేశించారు. ప్రణవం యొక్క లోతైన అర్థం, అష్టాక్షరి యొక్క అంతరార్థం, వేదార్థాలను వివరిస్తుండగా, శబ్దాలు చెవిలో సోకినంతనే రామానుజుల మనస్సు, శరీరం ఆనందంతో పరవశించాయి.

ఇంతటి మహోన్నత భావం కలిగి, ఆత్మక్షేమానికి ఊటలా, దాగి ఉన్న జ్ఞానమహానిధి, నికరమైన మంత్రాన్ని ఇతరులకు అందకుండా రహస్యంగా ఉంచడమెందుకు? సర్వాధికారికమైన (అందరూ తెలుసుకోదగిన హక్కు కలిగిన), సర్వజనులూ పురోగతి సాధించడానికి అనువైన మంత్రాన్ని ఆసక్తి గలవారికి ఉపదేశించడంలో తప్పేమిటి?

ఎంతో ఆర్తితో వినయంతో ప్రార్థించి, విసుగు చెందకుండా ప్రయత్నించి, అనేక పరీక్షల్లో నెగ్గి, ఈ అర్థం ద్యోతకం కాకుండా ఆచార్యుల వద్దకు నేనే 18 సార్లు తిరగవలసి వచ్చింది కదా! దీని ఔన్నత్యం ప్రపంచం ఎలా గ్రహిస్తుంది? సంసార సాగరంలో మునిగి తేలుతున్న వారిని ఉద్ధరించే మార్గమేది? వీళ్లకి విముక్తి ఎప్పుడు? అయ్యో! పరమాత్ముని బిడ్డలైన వీళ్ళు పరాయివారిగా బాధపడడమెందుకు? ఉన్నతికి ఎదగవలసిన వాళ్ళు పతనం కావడం ఎందుకు? అని అనేక విధాలుగా రామానుజులు చింతింపసాగారు.



కరుణాపూరిత హృదయంతో భవదుఃఖంలో పరితపిస్తున్న ఆత్మలు పురోగతి సాధించేవిధంగా, ఆసక్తిగలవారికి ఉపదేశించడం సత్కార్యమే కదా? అని భావించారు.

వెంటనే ఆత్మదర్శనంలో ఆసక్తిగల వాళ్ళందరూ రండి అని ఊరివారందరికీ ఆహ్వానం పలికారు. తిరుక్కోట్టియూరు గోపురానికి దక్షిణంవైపు వున్న దక్షిణాళ్వారు సన్నిధానంలో వైష్ణవులనేకులు సమావేశమయ్యారు.

ప్రపంచ జనోద్ధరణకు జన్మించిన రామానుజులు తిరుమంత్రాన్ని, తదర్థాన్ని ద్వయంతో బాటు ప్రకటించి, అనుగ్రహించారు. ఈ వార్త దావానలంలా ఊరంతా పాకింది. నంబీకి చేరింది. వెంటనే మనిషిని పంపి రామానుజులను రప్పించారు. యతిరాజు నంబి ముందు ప్రణమిల్లారు. భక్తులు కూడా వెన్నంటి అక్కడికి చేరుకున్నారు.

## ఎంబెరుమానారు (రామానుజుల) దర్శనం

'ఈ పరమ రహస్యాన్ని మరెవ్వరికీ చెప్పవద్దని ఆదేశించాను కదా? దాన్ని నిర్లక్ష్యం చేసి మీరు శ్రీవైష్ణవులకు చాలామందికి చెప్పారు అని విన్నాము' అని నంబి ప్రశ్నించగా "మీరు విన్నది నిజం. ఆర్యుల శ్రీచరణాలను స్మరించి చెప్పాను" అని రామానుజులు సమాధానమిచ్చారు.

"గురువు వాక్కుకు భిన్నంగా ప్రవర్తించిన మీకు జరిగే అపకారం ఏమిటో తెలుసా?"

"నరకం ప్రాప్తిస్తుంది. మీ దివ్యచరణాల సాక్షిగా ఉపదేశించినందువల్ల, మీ చరణ సంబంధంవల్ల ఎందరో ఉన్నతిని పొందుతారని చెప్పాను" అని సమాధానం చెప్పారు.

ఈ సమాధానం విని నంబి ఆశ్చర్యంతో నిశ్చేష్టులయ్యారు. ఇంతటి విశాల దృక్పథం తనకు లేనందుకు చింతించారు. "దయాపూర్ణా! రామానుజా! మీ సర్వోన్నత సంస్కారాన్ని తెలుసుకోగలిగిన వారెవ్వరు?" అని ప్రశంసించారు. ఆయన విశాల హృదయాన్ని, ఇతరుల ప్రగతిపట్ల ఆసక్తిని గ్రహించి ఆనందంతో కౌగిలించుకొని "రండి ఎంబెరుమానారు (నాకు నాథుడవు అని) స్వామీ! ఇంతవరకు మన దర్శనం పరమవైదిక సిద్ధాంతంగా వ్యవహరింపబడింది. ఇక మీదట ఎంబెరుమానారు (రామానుజుల) దర్శనంగా ప్రసిద్ధి గాంచుతుంది. ఇదే శ్రీరంగనాథ స్వామి అభిమతం కూడా" అని ఆశీర్వదించారు.

## సత్సదార్థ మహావాక్యం

తర్వాత ఏకాంతంలో రామానుజులను పిలిచి "ఆర్యులకు మరొక పరమరహస్యార్థం చెప్పాలని భావించాను. మీరు ఇంతటితో తృప్తి చెందారు కదా?" అని చెప్పి ఆపారు నంబి.

"పెద్దలు ఇప్పుడనుగ్రహించిన అర్థానికంటె ఉన్నతమైనది మరొకటుందని నేను ఎలా భావించను? అలా అనుకుంటే నాలో విశ్వాసలోపాన్ని కదా కలిగిస్తుంది. స్వామి అనుగ్రహించిన అర్థంలో పూర్ణవిశ్వాసం కలిగి ఉన్నాను. మీ దివ్యవాక్కులను వినడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నాను." అన్నారు రామానుజులు.

"అయితే ఇప్పుడు వెళ్లి ఒంటరిగా నా వద్దకు రండి" అన్నారు. మరుసటి రోజు ఎంబెరుమానులు నంబి ఆదేశానుసారం ఒంటరిగా వెళ్లి ప్రణమిల్లారు. నంబి వీరి చేతిని పట్టుకొని, ఏకాంత స్థలంలోకి వెళ్లి, ఆలయంపై అంతస్థులో మెట్ల ద్వారాన్ని బంధించారు. రామానుజులను తమ చరణాలను తాకడానికి అనుమతించి ధర్మాలనన్నింటినీ చాటిన సమగ్ర



జ్ఞానమూర్తి, గీతాచార్యుని సత్పదార్థ మహావాక్యమైన చరమశ్లోకాన్ని వివరించారు.

ఎంబెరుమానులకు ఆచార్యుల ద్వారా పరమాత్ముడే పరవశించి ప్రబోధించిన చివరి వాక్కు అది.

మంత్రార్థాన్ని, చరమశ్లోకంలోని సత్పదార్థాన్ని గ్రహించిన ఎంబెరుమానులు పూర్వంకంటె అనేకరెట్లు కీర్తితో శ్రీరంగం విచ్చేశారు. తిరుక్కోట్టియూరునంబి, తమ కుమారులు తెఱ్ఱాళ్వారును (సౌమ్యనారాయణుడు) ఎంబెరుమానులకు శిష్యుడిగా పంపించారు.

'తిరువాళ్‌మొళి'కి శఠకోపుడనే నమ్మాళ్వారు కన్నతల్లివంటి వారయితే, రామానుజులు పెంచిన తల్లి వంటివారు. ఆయన ప్రతిభ అందరినీ ఆశ్చర్యానికి లోనుచేసింది. స్వార్థరాహిత్యం, తక్కువకులంవారినీ ఆదరించిన విధం, ఆలయంలో అందరికీ ప్రవేశార్హత కల్పించిన వైనం, తనకు నరకం ప్రాప్తించినా, కోట్లాది భక్తజనులు ముక్తి పొందడానికి అర్హమైన నారాయణ మంత్రాన్ని ఉపదేశించిన తీరు, రామానుజుల కీర్తిని పరాకాష్ఠకు చేర్చింది. ఆళవందారు (యమునాచార్యులు) వద్ద శిష్యరికం చెయ్యలేకపోవడం ఆయన మిక్కిలి దురదృష్టంగా భావించారు. కనుక ఆళవందారు యొక్క అయిదుగురు శిష్యులనుంచి పలురహస్యాలను గ్రహించారు. రామానుజులకు తిరుప్పావై పాశురాలమీద కలిగిన భక్తివల్ల తిరుప్పావై జీయరుగా కీర్తింపబడ్డారు.

ఆళవందారు శిష్యులలో మిక్కిలి తక్కువ కులానికి చెందిన మాఱనేరి నంబి ఒకరు. ఆయన పల్లెకు వెలుపల, దళితవాడకు వెలిగా ఒక కుటీరాన్ని నిర్మించుకొని జీవించేవారు. ఆయనకు రాజప్రణమనే పగుళ్ళవ్యాధి, సోకింది. ఆయనకు భోజన సదుపాయాలను పెరియనంబి (మహాపూర్ణులు) ఏర్పాటు చేసేవారు.

ఒకరోజు ఆహారం ఇవ్వడానికి మహాపూర్ణులు మాఱనేరినంబి గుడిసె వద్దకు వెళ్లినప్పుడు ఆయనకు తెలియకుండా రామానుజులు వెంబడించి వెళ్లారు.

కుటీరంలోకి వెళ్లిన మహాపూర్ణులు మాఱనేరి నంబి పుళ్ళను కడిగి, స్నానం చేయించి, వస్త్రాలను ధరింపజేసి, ఆహారాన్ని భుజింపజేసి 'ఆళవందారు తిరువడిగళే శరణం' అని చెప్పి, అతడు విశ్రాంతి పొందిన పిదప గృహోన్ముఖులయ్యారు.

నంబి బయలుదేరడానికి ముందే రామానుజులు బయలుదేరారు. కాని రాత్రి వెన్నెలవేళ ఆయన సుందరాకారం చక్కగా కన్పించింది. రామానుజులు వచ్చి వెళ్తున్నారని పెరియనంబి గ్రహించారు.

కొన్ని రోజులకు మాఱనేరినంబి దివంగతుడయ్యాడు. అప్పుడు ఉత్తమ భాగవతులకు, బ్రాహ్మణులకు - బ్రాహ్మణుడు చెయ్యవలసిన చివరికైంకర్యాన్ని (బ్రహ్మమేథ సంస్కారాన్ని) పెరియనంబి నిర్వహించారు.

ఇందువల్ల శ్రీరంగంలోని వైదికుల మధ్య గందరగోళం నెలకొనింది 'బ్రాహ్మణుడికి అర్హమైన సంస్కారాన్ని పంచముడికి చెయ్యదగునా?' అని ప్రశ్నించి పలువురు గొడవకు దిగారు. రామానుజులను చూసి 'మీ ఆచార్యుల ప్రవర్తన మీకు సమ్మతమేనా? అని ప్రశ్నించారు. ఆచార్యులు పురప్రజల ప్రశ్నను పెరియనంబి తెలియజేశారు.

పెరియనంబి "రండి పెరుంబూదూరు మహామునీ! రాముడు జటాయువుకు ఇటువంటి కైంకర్యం జరిపించలేదా? రాముడికంటె నేను గొప్పవాణ్ణా? లేదా జటాయువుకంటె మాఱనేరినంబి తక్కువవాడా? దాసి పుత్రుడు విదురుడు. అతడికి ధర్మపుత్రుడు బ్రహ్మమేధం చేశాడు. ధర్మరాజుకంటె నేను గొప్పవాణ్ణా? లేదా విదురుడికంటె మాఱనేరినంబి



తక్కువవాడా? ఆళ్వార్ల హృదయసౌందర్యం తెలియనివారా మీరు?" అని ఎదురు ప్రశ్నలు వేశారు.

రామానుజులు సమాధానం ఏమీ చెప్పకుండా వెళ్లిపోయాడు. పురప్రజలు పెరియనంబి ఇంటిముందు కంపచెట్లను వేసి బంధించి, ఆయనను బహిష్కరించారు. ఒకరోజు రంగనాథస్వామి రథంమీద ఊరేగుతూ ఆ వీథిలోనికి వేంచేశాడు. పెరియనంబి కుమార్తె 'అత్తుళాయ్' ఒట్టువేసి రంగనాథుని ఆపి, న్యాయం చెప్పాలనికోరి, ఊరిజనుల చేష్టలను నిరసించింది. అడ్డంకులను శ్రీరంగనాథుడితో తొలగించింది.

ఉత్తరాది నుంచి వచ్చిన రామానుజులు శ్రీరంగంలో ఆధిక్యతను సముపార్జించి, ఆలయ నిర్వహణలో పలునూతన సంస్కరణలను చొప్పించడంవల్ల, తమప్రాభవాన్ని, ఆదాయాన్ని కోల్పోయామని అక్కసుతో కొందరుండేవారు. స్థానికులనే హక్కుతో యథేచ్ఛగా వ్యవహరించి, అధికారాలను అనుభవిస్తూ వచ్చినవారికి ఆయనపట్ల ద్వేషం కలిగింది.

ప్రజల ఆదరణ, అకళంకుని అండ, ధనుర్దాసువంటి వారి విశ్వాసం ఉన్నందువల్ల రామానుజులను బహిరంగంగా ఎదుర్కొనలేక మనస్సులోనే పగను అణచిపెట్టుకున్నారు. ఆ పగ క్రమంగా పెరుగుతూ వచ్చింది.

రామానుజులు అలవాటుగా భిక్షస్వీరించే ఏడు ఇళ్లల్లో ఒకటి ఆయనపై పగపూనిన ఆలయోద్యోగిది. స్థానికులు కొందరు ఆయన ఇంటికి భిక్షకు వచ్చినప్పుడు, ఆహారంతో విషంకలపాలని నిర్ణయించారు.

విషాన్నాన్ని తీసుకువచ్చిన ఆ ఇల్లాలు, ఎన్నడూలేనట్లు చేతిని తిప్పి భిక్షవెయ్యడం, నమస్కరించి, కంటితడిని తుడుచుకొని తలవంచుకొని వెళ్లడం గమనించారు రామానుజులు.

కావేరీతీరం చేరి పాత్రలోని ఆహారాన్ని పక్కకుతోసి కాకికి పెట్టారు. కాకి తలతిరిగి పడిపోయింది. విషాన్నాన్ని నీటిలో కడిగి కొన్ని రోజులు భిక్షాటనకు వెళ్లక నిరాహారంగా గడిపారు.

**కిడాంబి ఆచ్చాన్**

ఈ విషయం క్రమంగా వ్యాపించి, తిరుక్కోట్టియూర్ నంబికి తెలిసి పరుగున శ్రీరంగం వచ్చారు. ఆయన వస్తున్న విషయం తెలిసి రామానుజులు కావేరీ తీరానికి ఎదురు వెళ్లారు. అప్పుడు మిట్ట మధ్యాహ్నం, ఎండమండి పోతూంది. కాళ్లు బొబ్బలెక్కే కావేరీతీరంలోని ఇసుకమీద కిందికి వాలి సాష్టాంగంగా నమస్కరించారు రామానుజులు. నమస్కరిస్తున్న రామానుజులను పైకిలెమ్మని చెప్పడంలో కొంత ఆలస్యం చేశారు నంబి.

మండుతున్న ఎండలో జీయర్ శరీరం తపించడం చూసి కిడాంబి ఆచ్చాన్ అనే శిష్యుడు సహించలేక "ఇదేమి ఆచార్య శిష్యక్రమం?" అనికోపంతో తాము నేలపై పడి ఆయన శరీరాన్ని తన శరీరం మీద మోపారు.

ఈ సంఘటనను చూసిన నంబి! 'మీకోసమే ఎదురు చూశాను. ఈ పవిత్ర శరీరాన్ని పరిరక్షించే వాళ్లున్నారా? అనే ఆలోచిస్తున్నాను. అందుకు మీరే తగినవారు. నేటినుంచి మఠంలో తళిగ చేసి మీరే ఈయనకు వడ్డించండి' అని ఆదేశించారు.

విషం పెట్టిన వారిని రామానుజులు దయతో క్షమించి, పరివర్తన చెందేటట్లు చేశారు. ఎంబెరుమానుల కరుణకు ముందు ఎటువంటి శత్రుత్వమైనా కనుమరుగు కావలసిందే.

ఇటువంటి అనేక సంఘటనలు రామానుజుల జీవితంలో చోటు చేసుకున్నాయి. జ్ఞానమూర్తి అనే మహాపండితుడు రామానుజులతో 18



రోజులు వాదించి, చివరి రోజున తన ఓటమిని అంగీకరించి ఆయన కాళ్లపై పడి దాసోహమన్నారు. ఈ ఘటనకు పిదప రామానుజులు తిరుమల యాత్రకు బయలు దేరారు.

తిరుమలలో నందనవనాన్ని రూపొందించిన అనంతాళ్వారు, ఆయన భార్య దేవదేవుడికోసం, పూలచెట్లను పెంచేవారు. ఒకసారి సాక్షాత్తు శ్రీనివాసుడే అనంతాళ్వారు భార్యకు సాయం చెయ్యడానికి వచ్చారు. అతడిని చూసి అనంతాళ్వారు ఎవరని ప్రశ్నిస్తే ఆ వృద్ధుడు పరుగు లంకించుకున్నాడు. అతడిని తరుముతూ తన వద్దనున్న కలుపుతీసే పరికరాన్ని అతనిపై విసిరారు. అది ఆయనను గాయపరచింది. తర్వాతే వచ్చినవాడు స్వామియేనని అనంతాళ్వారుకు బోధపడింది.

**శఠకోపుల స్వర్ణపదం**

రంగనాథుని స్వర్ణపాదంగా కీర్తిగాంచిన శఠకోపులవద్ద ఎంబెరుమానులు వినయమూర్తియై ఆళ్వారుల పాదంగా తన్ను ప్రపంచం పరిగణించాలని ప్రార్థించారు. అంతవరకు 'మధురకవిగా' వ్యవహరింపబడిన దివ్యపాదాలు నాటినుంచి రామానుజులుగా వ్యవహరింపబడ్డాయి.

ఆ పిదప జరిగిన సంఘటనలను పరిహరించి రామానుజుల అంత్యకాల వివరాలను తెలుసుకుందాం.

**అంగీకరించిన అర్చామూర్తి**

రామానుజులు పండు ముసలి అయ్యారు. తొడిమ వీడిపడే దశను చేరుకున్నారు. ముదలియాండాన్ కుమారుడు కందాడై యాండాన్ (కురుకేశుడు) ఎంబెరుమానులను మిక్కిలి ప్రార్థించి, ఆయన జన్మించిన పెరుంబూదూరులో సర్వకాలాలలో అందరూ పూజించేవిధంగా ఆయన అర్చావిగ్రహం రూపొందించడానికి అనుమతికోరాడు.

ఎంబెరుమానులు అంగీకరించిన తర్వాత, ఆయనపట్ల మిక్కిలి భక్తి ప్రపత్తులున్న ప్రతిభావంతుడైన శిల్పిని తీసుకొనివచ్చి ఆయన అందమైన శరీరానికి ప్రతిరూపం చెక్కడానికి నియమించాడు. భక్తుడైన శిల్పి కూడా రామానుజుల దివ్యస్మరణతో విగ్రహాన్ని రూపొందించాడు.

ఆ విగ్రహాన్ని చూసి మిక్కిలి ఆనందించిన రామానుజులు శిల్పిని గాఢాలింగనం చేసుకున్నారు. శ్రీరంగం నుంచి విగ్రహాన్ని శ్రీపెరుంబూదూరుకు తీసుకొని వచ్చి గురుశిష్యదినాన ప్రతిష్ఠ చేశారు. ఆ రోజు రామానుజులు మిక్కిలి నీరసంగా కన్పించారు. అప్పటికి ఆయన వయస్సు 120 ఏళ్ళు.

ఆయన మనస్సు బ్రహ్మానందాన్ని ఆశ్రయించిన తమపూర్వీకులైన భాగవతుల సంగమానికి పరితపించింది.

పలుచోట్ల ఉన్న తమ శిష్యులందరికీ చెప్పి పంపి అందరినీ సమావేశ పరిచారు. ఆలయ సన్నిధిలో భట్టరుకు తీర్థ ప్రసాదాలనిచ్చి "దూరదేశంలో వేదాంతి అనే విద్వాంసుడున్నాడు. అతడిలో మార్పు కలిగించి, పరిచర్యల్ని స్వీకరించండి! అని చెప్పి, శిష్యులను చూసి ఆరు రకాలైన కైంకర్యాలను మీ జీవితకాలంలో చేస్తూ ఉండండి అని ఆదేశించారు.

### ఎంబెరుమానులు ఆదేశించిన ఆరుకైంకర్యాలు

1. శ్రీ భాష్యాన్ని పఠించడం, పఠింపజేయడం, అది సాధ్యం కానప్పుడు,
2. దివ్యప్రబంధాలను పఠించడం, పఠింప జేయడం, అదీ సాధ్యం కాకపోతే
3. దివ్యదేశాలలో అముదుపడి, సాత్తుప్పడి మొదలైన వాటిని జరపడం, అదీ సాధ్యం కాకపోతే
4. శ్రీనారాయణపురంలో గుడెసైనా నిర్మిస్తూ ఉండడం ఆ పనినైనా చెయ్యలేనివారు



5. ద్వయమంత్రాన్ని అర్థస్ఫురణతో అనుసంధానం చేయ్యడం లేదా
6. ఒక భాగవతుని పరిచర్యలో (గౌరవంతో) నిమగ్నం కావడం.

పై ఆరు కైంకర్యాలలో చేతనైనది చేసి భగవత్ భాగవత పరిధిలో ఎటువంటి అపచారాలు జరగకుండా జాగ్రత్తపడమని రామానుజులు ఆదేశించారు.

### తమకు పిదప

ఆయన వియోగాన్ని ఊహించిన భక్తులు కొందరు దాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. వారిని తమ ఆజ్ఞతో ఆపి, ఓదార్చడానికి ఎనభైరెండు వార్తలను అనుగ్రహించారు. తర్వాత నడత్తూరాళ్వారును ప్రేమతో వీక్షించి, శ్రీ భాష్యసింహాసనాన్ని ఆయనకు అనుగ్రహించారు.

ముఖ్యప్రమాణ ఆళ్వారుల శ్రీసూక్తి సింహాసనాన్ని పెరియభట్టరుకు ప్రసాదించారు.

తన అంత్యక్రియల నిర్వహణ, సమాధి నిర్మించినచోట విగ్రహాన్ని ప్రతిష్ఠించడం వంటి బాధ్యతల్ని కూరేశునకు అప్పగించారు.

తిరుక్కురుగైప్పిరాన్ పిళ్ళాన్ మొదలైనవారిని భట్టరుకు సహాయకులుగా నియమించారు.

### రామానుజులు కోరిన క్షమాపణ

ఆలయోద్యోగులను పిలిపించి, తన కారణంగా ఏవైనా పొరబాట్లు జరిగినట్లయితే క్షమించవలసిందని కోరారు. తర్వాత దేవదేవుని తీర్థప్రసాదాలను గ్రహించి, ఎంబారు (గోవిందుడు) ఒడిలో తల, వడుగనంబి (ఆంధ్రపూర్ణులు) ఒడిలో కాళ్లు ఉంచి, ఆలయానికి ఎదురుగా శయనించారు.

ఆలవందారు దివ్యచరణాలను ధ్యానిస్తూ, భక్తులు శ్రీసూక్తులు వల్లిస్తూ ఉండగా పింగళనామ సంవత్సరం చైత్రమాసం శుక్లపక్ష దశమి ఆర్ద్రా నక్షత్రంలో మధ్యాహ్నం ఎంబెరుమానులు ఆదిశేషునిలో ఐక్యమయ్యారు.

శ్రీరామానుజుల తిరువడిగళే శరణం

## దశావతారమూర్తులు - నవగ్రహాలు

శ్రీమన్నారాయణుడు తన పది అవతారాల్లో తొమ్మిది గ్రహాల శక్తులను గ్రహించి, సర్వవ్యాపిగా ఉండడంవల్ల వైష్ణవులు ప్రత్యేకంగా నవగ్రహ ఆరాధన చెయ్యరు. పైగా వైష్ణవాలయాలలో నవగ్రహసన్నిధి ఉండదు.

దశావతారమూర్తులను శరణుపొందితే నవగ్రహదోషాలు నశించి మేలు జరుగుతుందని ప్రతీతి. కనుక ఏ అవతారానికి ఏ గ్రహమన్నది చూద్దాం.

1. హరిః ఓమ్ శ్రీమత్స్యావతారమూర్తి
   శ్రీపాదకమలాలకు శరణం శరణం — కేతువు
2. హరిః ఓమ్ శ్రీకూర్మావతారమూర్తి
   శ్రీపాదకమలాలకు శరణం శరణం — శని
3. హరిః ఓమ్ శ్రీవరాహావతారమూర్తి
   శ్రీ పాదకమలాలకు శరణం శరణం — రాహువు
4. హరిః ఓమ్ శ్రీనరసింహావతారమూర్తి
   శ్రీ పాదకమలాలకు శరణం శరణం — కుజుడు
5. హరిః ఓమ్ శ్రీవామనావతారమూర్తి
   శ్రీ పాదకమలాలకు శరణం శరణం — గురువు
6. హరిః ఓమ్ శ్రీపరశురామావతారమూర్తి
   శ్రీ పాదకమలాలకు శరణం శరణం — శుక్రుడు



7. హరిః ఓమ్ శ్రీరామావతారమూర్తి
   శ్రీ పాదకమలాలకు శరణం శరణం — సూర్యుడు
8. హరిః ఓమ్ శ్రీబలరామావతారమూర్తి
   శ్రీ పాదకమలాలకు శరణం శరణం
9. హరిః ఓమ్ శ్రీకృష్ణావతారమూర్తి
   శ్రీ పాదకమలాలకు శరణం శరణం — చంద్రుడు
10. హరిః ఓమ్ శ్రీకల్క్యవతారమూర్తి
   శ్రీ పాదకమలాలకు శరణం శరణం — బుధుడు

దశావతారాల మూలమూర్తి నారాయణమూర్తి దివ్యచరణాలకు
శరణం శరణం